بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 7 సంచిక : 16

వార్షిక చందా 575/-రూ॥

21 ఏప్రిల్, 2022 క్రీ, శ. 19 రమజాన్ 1443 హి, ఖ. 21 షహాదత్, 1401 హి, శ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اَیَّامًا مَّعۡدُوۡدٰتٍ ؕ فَمَنۡ کَانَ مِنۡکُمۡ مَّرِیۡضًا اَوۡ عَلٰی سَفَرٍ فَعِدَّۃٌ مِّنۡ اَیَّامٍ اُخَرَ ؕ وَعَلَی الَّذِیۡنَ یُطِیۡقُوۡنَہٗ فِدۡیَۃٌ طَعَامُ مِسۡکِیۡنٍ ؕ فَمَنۡ تَطَوَّعَ خَیۡرًا فَہُوَ خَیۡرٌ لَّہٗ ؕ وَاَنۡ تَصُوۡمُوۡا خَیۡرٌ لَّکُمۡ اِنۡ کُنۡتُمۡ تَعۡلَمُوۡنَ (بقرۃ:185)

**అనువాదం:** (ఈ ఉపవాస నియమము) నిశ్చిత దినములకే పరిమితమైనది, కాని మీలో ఎవరైనను అనారోగ్యముగా గాని, ప్రయాణములో గాని ఉన్నచో ( ఆ దినములలో ఉపవాసము చేయక) మరెప్పుడైనను ఉపవాసమును పాటించి ఆ సంఖ్యను పూర్తి చేయవలెను. సామర్థ్యమున్న వారు ఒక పేదవానికి అన్నము తినిపించుట పరిహారము ఎవడైనను సత్కార్యము చేసినచో అది అతనికి చాలా మంచిది. మీరు తెలిసి ఉపవాస నియమము పాటించినచో మీకది మంచిది. **(బఖ్రహ్ :185).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰہُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**ఒక చక్రవర్తికి ఉండవలసిన లక్షణాలన్ని ఈ భూమండలంపై గల దేవుని పరిపాలనలో మనకు కనిపిస్తున్నాయి. ఒక్క అణువు కూడ అతని ఆదేశం నుండి బయటలేదు. అన్ని ఫలాలు అతని ఆధినములోనే ఉన్నవి.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశములు:

సభ్యులందరు శ్రద్ధగా వినండి!. నేను నా జమాఅత్ కొరకు, నా కొరకు, నా మనస్సు సాక్షి కొరకు కోరుకొనునది, ఇష్టపడున దేమనగా ఉపన్యాసాలలో ప్రదర్శనకారితనం కోసం మాట్లాడడం, ఆచరించినట్లు చేయడం వంటి వాటిని ఏ మాత్రం ఇష్టపడకూడదు. పైగా ఉద్దేశమంతయు, లక్ష్యయమంతయు ఉపన్యాసకుడు ఎంతటి మంత్ర ముగ్ధతతో ఉపన్యసించుచున్నాడో, ఎలాంటి పదాలను ఉపయోగించాడో చూడము వంటి వాటిచుట్టే తిరుగకూడదు. ఇలాంటి విషయాలను నేను ఏ మాత్రం అంగీకరించను. కల్పితరహితను, నిర్మోహమాటంనే నేను ఎక్కువగా ఇష్టపడుతాను. ఒక విధముగా చూసినచో చేపట్టు ఏపని అయినా అల్లాహ్ కొరకే చేయాలని, మాట్లాడు ఏ మాట అయినా అల్లాహ్ కొరకే మాట్లాడాలని నా వ్యక్తిత్వం, నా మనస్థత్వం కోరుకుంటుంది. ఒకవేళ అల్లాహ్ తాలా ప్రీతి, అతని ఆదేశాలను అనుసరించడం నా ఉద్దేశం కానిచో ఇలాంటి వాటిని నేను ఏ మాత్రం చేపట్టను. అల్లాహ్ తాలాకు బాగుగా తెలిసినదేమనగా నేను ఉపన్యసించడం, ఉపోద్ఘించడం వంటి వాటిని ప్రక్కన పెడితే నేను ఎల్లప్పుడు ఏకాంతంగానే ఉండడాన్ని ఇష్టపడుతాను. నేను వ్యక్త పర్చలేని ఆనందాన్ని ఏకాంతంలోనే పొందుతాను. కాని నేను ఏమి చేయాలి?. మానవ సమాజం పట్ల గల సానుభూతి నన్ను బయటికి తీసుకవస్తుంది. పైగా అల్లాహ్ తాలా ఆదేశం కూడ గలదు. అతడే నన్ను ప్రచారం చేయడం కోసం అవతరింపజేశాడు. ప్రదర్శనకారితనం కోసం మాట్లాడడం, ఆచరించినట్లుగా వ్యవహరించడాన్ని నేను ఏ మాత్రం ఇష్టపడనని ఎందుకు ప్రస్తావించాననగా, ప్రతి మంచిలో షైతాన్‌కు కూడ ఒక భాగం ఉంటుంది. కావున మానవుడు ఉపన్యసించడానికి నిలబడి నప్పుడు అతడు మంచిని ప్రోత్సహించుతూ, చెడును నివారించుటను గూర్చియే గొప్పగా ప్రసంగించవచ్చును అనడంలో ఎలాంటి అనుమానం లేదు. కాని అలా ఉపన్యసించువారు వారి ఉపన్యాసంలో ఎక్కడ షైతాన్ దాడి చేస్తుందో అని భయపడాలి. ఉపన్యాసం కొంత భాగం ఉపన్యాసకుడికి చెందుతుంది. మిగిలిన కొంత భాగం శ్రోతల కోవకు చెందుతుంది. దీని వాస్తవమేమనగా, ఎప్పుడైతే ఉపన్యాసకుడు ఉపన్యాసం కోసం నిలబడుతాడో అప్పుడు అతని మనస్సులో శ్రోతలు మంత్ర ముగ్ధులు అయ్యేటట్లు తాను ఉపన్యసించాలని, నలువైపుల ప్రశంసలు వెల్లువెత్తునటు వంటి పదాలను, వాక్యములను ఉచ్చరించాలని వారి మనస్సులో కోరిక కల్గుతుంది. ఇలాంటి ఆకాంక్ష ఉన్నటు వంటి ఉపన్యాసకులను నేను బహురూపి, జిత్తులమారి, మాటకారి, పాటకారిగా చూస్తాను. వీరు కూడ కేవలం వారి శ్రోతలు వారిని ప్రశంసించాలని, చప్పట్లు కొట్టాలని, వా వా అనాలని కోరుకుంటారు. ఇది షైతాన్ భాగం అనబడుతుంది. లేదా ఉపన్యాసకుడిలోనే ఇది ఉంటుంది. శ్రోతలలో ఉండే షైతాన్ భాగమేమనగా, వారు ఉపన్యాసకుని ఉచ్చరణ, అనర్గాళంను, నోటిపై పట్టుదనం, మాటల మాంత్రికత్వం, సమయ సందర్భ చలోక్తులు, కథలు, హాస్యస్పదాలను ఇష్టపడడం, సభా ప్రాగణంను ఉత్సాహ భరితం చేయడం కోసం పొగడ్తల వర్షం కురిపించడం వంటివి. ఒక విధముగా చూసినచో వారిలక్ష్యం స్వయముగా తమను తాము దేవుని నుండి దూరం చేసుకోవడమే గాకుండా ఉపన్యాసకుడిని కూడ దూరం చేయుటకు ప్రయత్నిస్తారు. అతడు ఉపన్యసించుతాడు, కాని దేవుని ప్రీతి కొరకు కాదు. వీరు వింటారు కాని వాటికి మనస్సులో చోటు కల్పించడం కోసం కాదు. అందుకు కారణం వారు దేవుని ప్రీతి కోసం వినడం లేదు. ఇలా ఎందుకు జరుగుతుంది. కేవలం ఆనందం పొందడం కోసమే ఇలాంటివి చేస్తుంటారు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 360-361, ప్రచురణ 2018, ఖాదియాన్).

ఖుర్ఆన్ బోధనలను ప్రపంచీకులందరి వరకు తప్పకుండా చేరవేయవలెను. ఎందుకనగా ఇది ప్రపంచీకులందరి కోసం అవతరించబడింది.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు అన్నహల్ అధ్యాయపు 44వ సూక్తి **బిల్ బయ్యినాతి వజ్జుబురిన్. వ అన్‌జల్‌నా ఇలైక జ్జిక్ర లి తుబయ్యిన లిన్నాసి మా నుజ్జిల ఇలైహిం వ లఅల్లహుం యతఫక్కరూన్** ను విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు:

లి తుబయ్యిన లిన్నాసి మా నుజ్జిల ఇలైహిం - లితుబయ్యిన లో ఉన్నటు వంటి లాం అనబడే అక్షరం లాం తాలీల్ అవ్వచ్చును లేదా లాం ఆఖిబత్ కూడ కావచ్చును. లాం తాలీల్ అయినచో దాని అర్థం ఈ విధముగా ఉంటుంది. మేము మీపై ఇతర గ్రంథాల కన్న గొప్ప విశిష్టతలు ఉన్నటు వంటి గ్రంథాన్ని అవతరింపజేశాము. తద్వారా ప్రపంచ ప్రజలందరి కోసం అవతరించబడిన బోధనలను వారికి వినిపించెదవు. అనగా నీపై అవతరించబడిన బోధనలు అన్నింటి కన్న గొప్పగా ఉండడానికి గల కారణం అల్లాహ్ తాలా ఆ బోధనలను ఒక ప్రత్యేక జాతి కోసం లేదా ప్రత్యేక కాలపు ప్రజల కోసం అవతరింపజేయలేదు. ప్రజలందరి కోసం అవతరింపజేశాడు. వారు ఏ జాతికి చెందిన వారైనను, ఏ కాలానికి చెందిన వారైనను. అందరికి వర్తించును. అదే విధముగా లాం ఆఖిబత్ అయినచో దాని భావం ఈ విధముగా ఉంటుంది. నీపై అత్యున్నతమైన గొప్ప గ్రంథాన్ని అవతరింపజేస్తున్నాము కావున నీవు ఆ బోధనలను ఎలా దాచి పెట్టగలవు?. ఇంత గొప్ప వైభవోపేతమైన గ్రంథాన్ని నీవు ప్రపంచీకులందరిని ఆ గ్రంథం వైపు ఆహ్వానిస్తావనే అవతరింపజేయడం జరిగింది. ఇంత గొప్ప గ్రంథం అవతరించిన తరువాత ఆ వ్యక్తి ఎలా మౌనంగా ఉండగలడు.

నుజ్జిల ఇలైహిం అని తెల్పుచూ అవిశ్వాసులలో ఉన్నటు వంటి ప్రేమాభిమానాలను రెచ్చగొట్టడం జరిగింది. అనగా ఈ గ్రంథం నీపైనే అవతరించినవ్పటికి దీని నుండి ప్రపంచీకులందరు ప్రయోజనాన్ని పొందుతారు. అందుకే ఈ అవతరణ ప్రపంచీకులందరికి వర్తిస్తుంది.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:

✿ హజ్రత్ అబూహురైరహ్ రజి యల్లాహ్ తాలా అన్హు ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఎవరైతే అల్లాహ్ మార్గంలో ఒక జత (దుస్తువుల)ను ఖర్చు (దానం) చేయుదురో అతనిని స్వర్గపు ద్వారపాలకులు ఓ అల్లాహ్ దాసుడా! అని పిలుస్తూ, ఇది (ద్వారము) ఉత్తమమైనది అని తెల్పుదురు. కావున నమాజ్ సల్పువారు నమాజ్ ద్వారము నుండి పిలువబడుతారు. జిహాద్ చేయువారు జిహాద్ ద్వారము నుండి పిలువబడుతారు, ఉపవాస నియమమును పాటించు వారు రయ్యాన్ ద్వారము ద్వారా పిలువబడుతారు. దాన ధర్మాలు చేయువారు దాన ధర్మాల ద్వారము నుండి పిలువబడుతారు. హజ్రత్ అబూబకర్ రజి యల్లాహ్ తాలా (ఈ విషయాన్ని విని) ఇలా అభ్యర్థించారు. ఓ దైవ ప్రవక్తా! నా తల్లి దండ్రులు మీకు అంకితమై పోవుదురు గాకా! ఈ ద్వారముల ద్వారా పిలువబడిన వారికి ఎలాంటి ఇతర అవసరము ఉండదా?. (హుజూర్ మీరు తెలుపండి) ఈ ద్వారాలన్నింటి నుండి పిలువబడు వ్యక్తి ఎవరైన ఉన్నారా? హుజూర్ (స) ఇలా సమాధానం ఇచ్చారు: అవును తప్పకుండా పిలువబడువారు ఉన్నారు. నీవు కూడ వారిలో ఒకరివి అని నేను భావిస్తున్నాను.

నోట్: హజ్రత్ సయ్యద్ జైనుల్ ఆబిదీన్ వలి ఉల్లాహ్ షా రజి గారు ఇలా తెలిపారు: జౌవ్‌జైనా అనగా అన్ని రకాలకు చెందిన జంటలు అని కూడ అర్థం. దీనిని గూర్చి వివరముగా తెలుసుకోవడం కోసం కితాబుల్ జిహాద్, బాబ్ ఫజలుల్ అఫ్‌ఖతు ఫి సబీలుల్లాహ్ కు చెందిన కథనము 2841ను చదవండి.

(సహి బుఖారి, కితాబుస్సౌమ్, ప్రచురణ ఖాదియాన్ 2008)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం:-

ఖద్ అఫ్లహల్ ముమినూన్. అల్లజీన హుమ్ ఫీ సలాతిహిమ్ ఖాషివూన్.
(అల్‌ముమినూన్:2,3)

అనువాదము; నిశ్చయముగా విశ్వాసులు విజయులైరి. ఎవరు తమ ప్రార్థన (నమాజ్)లో వినయ విధేయతలు కల్గియుండిరో, ఈ సూక్తులలోని మొదటి సూక్తి ఖద్ అఫ్లహల్ ముమినూన్ అల్లాహ్ విశ్వాసులకు సఫలమగు నిశ్చయ శుభవార్త అందించెను. కాని ఎటువంటి విశ్వాసులు. వీరి అనేక నిబంధనలు తదుపరి సూక్తులలో ప్రస్తావించబడినవి. ఈ నిబంధనలతో జీవితమును గడిపేవారే సఫలమగుదురు. ఒక విశ్వాసికి వుండవలసిన నిబంధనలు, లక్షణములలో మొదటి విశిష్టత లేదా స్థితి ఏమనగా ఫీ సలాతిహిమ్ ఖాషివూన్ తమ నమాజులలో దైవభీతి కలిగి వుందురు.

సాధారణముగా "ఖాషి" అనగా నమాజులలో దైవభీతి గలవారని అర్థము చెప్పబడును. కాని దీనికి మరి కొన్ని అర్థములు కూడ గలవు. ఆ అర్థములన్ని పూర్తి కానంత వరకు ఒక నిజమైన విశ్వాసి ప్రమాణము ఏర్పడదు. నిఘంటువుల ప్రకారము ఈ అర్థములు గలవు. అతి వినమ్రత కలిగి వుండుట, ఖాషి అనగా తనను తాను ఎంతో హీనముగా భావించుట, తన మనసును అంతము చేయుట, విధేయత వహించుట, తనను తాను హీనునిగా భావించుటకు ప్రయత్నించు, చూపులు క్రింద వుంచుట, సంభాషణను తగ్గించుట, తక్కువ, నెమ్మదిగా చేయుట.

ఈ ఒక్క పదములో ఒక నిజమైన విశ్వాసి నమాజ్ ఆరాధనను ఎంత చక్కగా వర్ణించబడెనో చూడగలరు. ఏ మానవుడు అల్లాహ్ సన్నిధిలో తన ఆరాధనలతో ఈ ప్రమాణమును పొందుటకు మోకరిల్లునో తన విధేయతను తార స్థాయికి చేర్చునో, అల్లాహ్ ప్రీతి పొందుటకు తన మనసును అంతము చేసుకొనునో, ప్రస్తావించబడిన ఇతర విశిష్టతలను అలవర్చుకొనునో అతడు అల్లాహ్ సామీప్యమును పొందడంతో పాటు అల్లాహ్ హక్కును చెల్లించుచు, మానవుల హక్కును కూడ అల్లాహ్ ఆదేశానుసారము చెల్లించాలని దృష్టి సారించును. తద్వారా అతని ఈ నమాజులు ప్రాపంచిక సమస్యలను కూడ పరిష్కరించును. అనంతరం అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ క్రింది పద్యములో తెల్పినట్లుగా.

బద్ తర్ బనో హర్ ఏక్ సే అప్నే ఖయాల్ మే
షాయిద్ ఇతీసే దాఖిల్ హెూ దారుల్ విసాల్ మే
(అనగా తన దృష్టిలో అందరి కంటే హీనులుగా భావించుము.
బహుశా ఇటులనే దైవసన్నిధిలో ప్రవేశించవచ్చును.)

దీనికి ప్రతిరూపమగుటకు ప్రయత్నించును, దీనికి ప్రతిరూపమగుటకు ప్రయత్నించుచు తన గర్వము, అహంకార సంకెళ్ల నుండి స్వాతంత్ర్యమునకు కృషి చేయుచు తన ప్రాపంచిక సమస్యలను కూడ పరిష్కరించుకొనును లేదా పరిష్కరించుకొనుటకు ప్రయత్నించును. సిగ్గుతో తన చూపులను నేలపై వాల్చుకొనుచు నమాజ్ స్థితిలోనే కాదు తమ దైనందిన జీవితములో కూడ దీనిని ఆచరించుచు అనన్య దుష్టత్వముల నుండి దూరముండుటకు ప్రయత్నించును. తన సంభాషణను అదుపులో వుంచుకొనువాడు ఆరాధన గురించి దీని భావము పొందువాడు దైనందిన కార్యములలో కూడ అరవడం, జగడముల నుండి దూరముండును లేదా దూరముండుటకు కృషి చేయును. ఈ విధముగా దైనందిన కార్యములతో ముడిపడివున్న దుష్టత్వములను ఒక విశ్వాసి తన నమాజులు ఆరాధనల వలన అంతము చేయును.

ఇట్టి నమాజులు, ఇట్టి ప్రభావమును తనపై ఏర్పాటు చేసుకొనువారు సఫలమైరి. అని అల్లాహ్ తెల్పెను ఒక అనువాదము సఫలమగువారని చేయబడెను. సూక్తి అనువాదములో సఫలమగువారని నేను అనువాదము చేసితిని. కాని ఆ పదంలో ఏ విధముగా సఫలము పొందిరో అను కోణములో ఎంతో విశాలత గలదు. సౌలభ్యములు కలుగుట అను అర్థము నిఘంటువులో గలదు. ఈ పదమునకు సౌకర్యము కలుగుట, అదృష్టము లభించుట, కోరిక పూర్తి అగుట, రక్షణ లభించుట, మంచితనము, ఆనందము శాశ్వతముగా యుండుట, జీవిత వరములు లభించుట అను అర్థములు గలవు.

అల్లాహ్ ప్రీతి కొరకు సత్కార్యములు చేయువారు ఏ ఏ విధముగా లబ్ది పొందుచున్నారు. అల్లాహ్ ఏ ఏ విధముగా వారిని కరుణించు చున్నాడు. ఇదంతయు మానవుని ఆలోచనకు అందని విషయము. ఒక విశ్వాసి ఈ వరములను పొందుటకు ప్రథమ, మరియు ప్రాముఖ్యమైన అడుగు తన నమాజులలో అత్యంత దైవభీతి పుట్టించుట అని అల్లాహ్ నిర్ణయించెను. ఈ విషయములను పొందుటకు ఆరాధించవలెను. నిరాడంబరత పలు ప్రాపంచికులు కూడ కొన్ని సార్లు చూపుదురు. కేవలము దుఃఖము చూపవలసి వచ్చినచో పలు ప్రాపంచికులు తమ ఇహలోక ప్రయోజనములు ప్రభావితమగు చోట్ల చిన్న చిన్న విషయములలో మానవుడు ఆశ్చర్య పడే విధముగా దుఃఖమును ప్రదర్శింతురు. వారు హీనాతి హీనులగుటకు కూడ సిద్ధమగుదురు. తాత్కాలికముగా భావాలను కూడ కొందరు ప్రకటింతురు. కొన్ని పరిస్థితులను చూచి లేదా కొందరి స్థితిగతులను చూచి దయ కూడ కలుగును. విశాదకర స్థితిని చూచి వారు ఎంతో ప్రభావితులగుదురు. కాని ఇదంతయు తమ స్వార్థ ప్రయోజనాల కొరకు, ప్రపంచమునకు చూపుటకు లేదా తాత్కాలిక, తక్షణ భావములై యుండును. ఇదంతా అల్లాహ్ ప్రీతి కొరకు యుండదు. అల్లాహ్ ప్రీతిని పొందువాడు ఈ విషయములన్నిటి నుండి దూరముండును.

ప్రాపంచికుల భావా స్థితి గురించి లేదా బాహ్య, తాత్కాలిక, తక్షణ దుఃఖమును వ్యక్తపరచు వారి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి.

"ఒక దుఃఖకర పద్యమును విని, బాధాకర సంఘటనను చూచి, దుఃఖపూరిత కథ విని ఎంతో తొందరగా రోధించే అనేక మంది సన్యాసులను నేను స్వయముగా చూచినాను. ఇదే విధముగా మరికొందరిని కూడ చూచినాను. ఎట్లనగా కొన్ని మబ్బులు ఎంత వేగముగా వర్షించుననగా తన పెద్ద పెద్ద చినుకులతో రాత్రి ఆరు బయట నిద్రించే వారికి తమ దుప్పట్లను తడవకుండా లోపలికి తీసుకెళ్ళే అవకాశము కూడ ఇవ్వవు. (అనగా వర్షము ఏ విధముగా ఒక్క సారిగా వర్షించునో అదే విధముగా ఒక్క సారిగా కన్నీళ్ళు ప్రవహించును. మరల ఇట్లనిరి) కాని ఇటువంటి అధిక వ్యక్తులను నేను నా స్వీయ అనుభవములో ఎంతో మోసగాళ్ళుగా, ప్రాపంచికుల కంటే ముందున్నట్లు నేను సాక్ష్యమిత్తును. వీరి దుఃఖము, భీతి, రోధనను చూచినచో ఏదేని సమావేశములో ఇలా బాధ, దుఃఖమును వ్యక్తపరచుటకు అసహ్యము కలుగును." (బరహీనే అహ్మదీయ్యా భాగం 5, రుహాని ఖజాయిన్ సంపుటి 21, పుట194)

కొన్ని దృశ్యములను చూచి కన్నీరు ప్రవహించుటలో సమయము పట్టనివారు కూడ కొందరుందురు. రాని ఇదొక తాత్కాలిక భావము మాత్రమే, కాని స్వలాభములున్నప్పుడు ఆ వ్యక్తిలో ఏనాడు ఈ స్థితి ఏర్పడదు. ఒక వేళ ఏదైన సమయంలో స్వార్థముండని స్థితి చూపినచో ఆచోట ఈ భావోద్వేకములు కన్పించవు. కాని స్వార్థములున్నప్పుడు దౌర్జన్యమునకు కూడ పాల్పుడుదురు. వారికి ఏమాత్రం దయ కల్గదు. అల్లాహ్‌కు అనిష్టమైన మరికొన్ని దుష్టత్వములుండును. లేదా నమాజులు, ఆరాధనలు కేవలము ప్రదర్శించుటకై ఆచరించుదురు.

కావున ఎప్పుడైతే ఈ స్థితి నెలకొనునో అప్పుడే ఖద్ అఫ్లహల్ ముమినూన్ పరిధి లోకి ఏ విధముగా ప్రజలు వచ్చెదరో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌స్సాని (ర.అ) గారు ఇలా వివరించిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర.అ) ఒక వ్యక్తి సంఘటనను వినిపించేవారు ( ప్రజలు అతనిని పొగడం కొరకు) అతను చాలా సంవత్సరములు క్రమం తప్పకుండ మస్జిద్‌లో నమాజ్ సల్పేవాడు, కాని అల్లాహ్ తాలా వారి గత పుణ్యం వలన వారి హృదయాలలో అతని గూర్చి ఈ విషయమును తెల్పెను, దానితో అందరు అతనిని స్వార్థపరుడు అని పిలుచేవారు, (ప్రజలు పొగడ వలెననే కోరిక అతనిలో ఉన్నప్పటికి ప్రజలు మాత్రం అతనిని స్వార్థ పరుడనే పిలిచేవారు) చివరికి ఒక రోజు ఆ వ్యక్తికి ఆలోచన కల్గెను, ఇన్ని సంవత్సరముల శ్రమ అంతయు వృధా అయినది, ఏ ఒక్కరు కూడ నన్ను పొగడడం లేదు, ఒక వేళ అల్లాహ్ అనుగ్రహం కొరకు నేను ప్రార్థనలు సల్పినచో కనీసం అల్లాహ్ నన్ను అనుగ్రహించేవాడు, ఈ ఆలోచన అతనిలో కల్గడంతోనే అతను వెంటనే అడవిలోనికి వెళ్ళి కన్నీరు మున్నీరై భక్తితో ప్రార్థనలు సల్పడం ప్రారంభించెను. అంతేగాక ఇకపై కూడ కేవలం అల్లాహ్ అనుగ్రహం కొరకే ప్రార్థనలు సల్పెదనని, అతను చేసిన అపరాధములన్నింటికి క్షమాపణలు యాచించుదునని వాగ్దానం చేసుకొనెను, ఈ మార్పుకు ప్రతిఫలంగా అల్లాహ్ కూడ జనుల హృదయాలలో అతనిని గూర్చిన అలోచనలలో మార్పులు కల్పించెను, తదుపరి రోజు అతను గ్రామంలోనికి ప్రవేశించడంతో ప్రజల హృదయాలలో ఈ వ్యక్తి చాలా ఉన్నతుడైనప్పటికి మనమెందుకు అతనిని కించపరుస్తూన్నాము అనే భావన రావడంతో గ్రామ ప్రజలందరు చిన్న, పెద్ద ప్రతి ఒక్కరు అతనిని గౌరవించ సాగిరి. ప్రజలలో కల్గిన ఈ మార్పుతో ఆశ్చర్యచకితుడైన ఆ వ్యక్తి ఓ అల్లాహ్ ! నేను నీ అనుగ్రహం కోసం కేవలం ఒక రోజు మాత్రమే నమాజ్‌లు సల్పినందులకు ప్రతి ఫలంగా జనులందరు నన్ను గౌరవించసాగిరి అని అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పెను.

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి : 17, పుట : 705)

# జుమా ప్రసంగము

హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు గారి ప్రస్తావన కొనసాగుతుంది. ఈ క్రమంలోనే హజ్జతుల్ విదా సందర్భమును గూర్చి ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్జతుల్ విదా కొరకు హిజ్రి 10వ సంవత్సరము గురువారం రోజున జుల్ ఖాయిదా మాసపు 24వ రోజు ప్రయాణమయ్యారు. మరొక కథనము మేరకు హుజూర్ (స) శనివారం బయలు దేరినారు.

మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆహార సామాగ్రి గల ఒంటె తప్పిపోయిందని అనుచరులకు ఈ విషయం తెలియగానే వారు హీస్ అనే పదార్థంను తీసుకవచ్చి, దానిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు వడ్డించారు. . హీస్ అనేది ఖర్జూరము, పిండి మరియు నెయ్యితో చేయునట్టి ఒక హల్వా పదార్థం.

ప్రపంచంలో నేడు నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా దుఆల వైపు నేను శ్రద్ధ చూపాలను కుంటున్నాను. ఇవి చాలా భయంకరంగా మారిపోయాయి. ఇంకా మారవచ్చును, తీవ్రతకు చేరవచ్చును. కేవలం ఒక్క దేశమే గాకుండా అనేక దేశాలు ఇందులో పాల్గొనవచ్చును. కావున అల్లాహ్ తాలా ఈ యుద్ధ భయాందోళనలనుండి, వినాశనకారకాల నుండి మానవజాతిని కాపాడు గాకా!.

జుమా నమాజ్ తరువాత ఒక పరోక్ష జనాజ నమాజ్ ను చదువించుతాను. జనాజ గౌ॥ ఖుషి ముహమ్మద్ షాకిర్ మురబ్బి సిల్‌సిలా గారిది. కొన్ని రోజుల క్రితం 69 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు.అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!, వారిని మన్నించుగాకా! వారి స్థాయిని పెంచును గాకా!, వారి సంతానికి వారి సత్కార్యములను ఆచరించు భాగ్యమును కల్పించుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 25 ఫిబ్రవరి 2022, (25 తబ్లీఘ్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు గారి ప్రస్తావన కొనసాగుతుంది. ఈ క్రమంలోనే హజ్జతుల్ విదా సందర్భమును గూర్చి ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్జతుల్ విదా కొరకు హిజ్రి 10వ సంవత్సరము గురువారం రోజున జుల్ ఖాయిదా మాసపు 24వ రోజు ప్రయాణమయ్యారు. మరొక కథనము మేరకు హుజూర్ (స) శనివారం బయలు దేరినారు.

(సీరతుల్ హల్బియా సంపుటి 3, పుట 361, బాబ్ హజ్జతుల్ విదా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

మొత్తానికి ఇందులో ఈ విధముగా పేర్కొనబడింది. హజ్రత్ అస్మా బిన్త్ అబూబకర్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆɾ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్జతుల్ విదా కొరకు సంకల్పించుకోగా హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్ (స)! నా వద్ద ఒక ఒంటె ఉన్నది. దానిపై ఆహార సామాగ్రిని తీసుకవద్దాము. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సరే అలాగే చేయుము అని సమాధానం ఇచ్చారు. అలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజి ఇరువురి సామాగ్రి ఆ ఒంటెపై అమర్చడం జరిగింది. హజ్రత్ అబూబకర్ రజి దానిని తన సేవకుడికి అప్పగించారు.

హజ్రత్ అస్మా బిన్త్ అబూబకర్ రజి ఇలా తెలిపారు: మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి హజ్‌కు బయలు దేరినాము. మేము అర్‌జ్ ప్రాంతానికి చేరుకోగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెపై నుండి క్రిందికి దిగారు. కావున మేము కూడ క్రింది దిగాము. హజ్రత్ ఆయిషా రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రక్కన కూర్చొని ఉన్నారు. నేను మా తండ్రి గారి ప్రక్కన కూర్చున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజిలకు చెందిన ఆహార సామాగ్రియంతయు ముందుగా తెల్పినట్లుగా ఒకే ఒంటెపై తీసుకరావడం జరుగుతుంది. ఆ ఒంటె హజ్రత్ అబూబకర్ రజి సేవకుడి వద్ద ఉన్నది. హజ్రత్ అబూబకర్ రజి ఆ సేవకుడి కోసం ఎదురు చూడసాగారు. అంతలోనే ఆ సేవకుడు వచ్చాడు. కాని అతనితో ఆ ఒంటె లేకుండెను. హజ్రత్ అబూబకర్ రజి అతనితో నీ ఒంటె ఎక్కడున్నది? అని అడిగారు. అందుకు అతడు రాత్రి అది తప్పిపోయింది అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి ఉన్నది ఒకే ఒంటె దానిని కూడ నీవు పోగొట్టుకొని వచ్చావా? అని అతనిని కొట్టడం లేచాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చిరునవ్వు చిందిస్తూ ఆ వ్యక్తి ఏమి చేస్తున్నాడో చూడు! అని అన్నారు. ఇబ్నే అబీ రిజ్మా ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వ్యక్తి ఏమి చేస్తున్నాడో చూడు! అని మాత్రమే అన్నారు. అంతకు మించి ఏమి అనలేదు. మరల హుజూర్ (స) చిరు నవ్వు చిందించారు.

(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 7, పుట 12-13, ఫి హుస్‌నే ఖుల్కి సల్లల్లాహు అలైహి వసల్లం , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993)( సునన్ అబూదావూద్, కితాబుల్ మనాకిబ్, బాబ్ అల్ ముహ్రము యుదబు గులాము, హదీస్ 1818)

మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆహార సామాగ్రి గల ఒంటె తప్పిపోయిందని అనుచరులకు ఈ విషయం తెలియగానే వారు హీస్ అనే పదార్థంను తీసుకవచ్చి, దానిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు వడ్డించారు. . హీస్ అనేది ఖర్జూరము, పిండి మరియు నెయ్యితో చేయునట్టి ఒక హల్వా పదార్థం. హజ్రత్ అబూబకర్ రజి తన సేవకున్ని మందలించు చుండెను. ఆɾ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఓ అబూబకర్ ! సున్నితంగా వ్యవహరించుము. ఈ వ్యవహారము నా ఆదీనంలోగాని నీ ఆదీనంలో గాని లేదు. ఆ సేవకుడు నిశ్చయముగా ఒంటెను తప్పిపోకుండా చూస్తూనే వచ్చి ఉంటాడు. అయినా కూడ అది తప్పిపోయింది. మొత్తానికి హుజూర్ (స) ఇలా అన్నారు. రమ్ము ! మన కోసం చాలా గొప్ప అహారము వచ్చింది. దీనిని అల్లాహ్ తాలాయే పంపించాడు. ఆ సేవకుని వద్ద ఉన్నటు వంటి మన ఆహారమునకు ఇది ప్రతి ఫలము. ఆ తరువాత ఆɾ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజిలు ఆ ఆహారమును భుజించారు. వారితో వారితో ఉన్నటు వంటి ఇరువురు కూడ భుజించారు. మొత్తానికి అందరు సంతృప్తి చెందారు. ఆ తరువాత హజ్రత్ సఫ్వాన్ బిన్ ముఅత్తల్ రజి చేరుకున్నాడు. వారు బృందానికి చివరిలో రావడం వారి బాధ్యత. వారికి ఈ పనిని అప్పగించడం జరిగింది. ఇఫ్క్ సంఘటనలో కూడ ప్రస్తావించడం జరిగింది. వెనుక ఏదైన వస్తువు గాని సామాగ్రి గాని పడిపోయిందా లేదా చేస్తూ వచ్చేవారు. హజ్రత్ సఫ్వాన్ రజి వస్తూ వస్తూ ఆహార సామాగ్రి ఉన్నటు వంటి ఆ ఒంటెను కూడ తీసుకవచ్చాడు. వారు ఆ ఒంటెను ఆɾ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అప్పగించారు. అప్పుడు ఆɾ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూబకర్ తో ఇలా అన్నారు. నీ సామాగ్రిలో ఏమైన పడిపోయిందా చూసుకో!. అందుకు హజ్రత్ అబూబకర్ రజి మంచి నీళ్ళ త్రాగే ఒక పాత్ర కాకుండా మిగిలిన వన్నియు ఉన్నాయి అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆ సేవకుడు ఆ పాత్ర నా వద్దనే ఉన్నది అని సమాధానం

ఇచ్చాడు.

(సీరతుల్ హల్బియా, సంపుటి 3, పుట 365, బాబ్ హజ్జతుల్ విదా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)( ఫ్రాంగ్ సీరత్, పుట 110, జవారి అకాడమీ కరాచి 2003)

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా ఉల్లేఖించారు. హజ్జతుల్ విదా సందర్భములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి వారు రజి కూడ హజ్ కోసం బయలు దేరినారు. వారు రజితో పాటు వారి శ్రీమతి అస్మా బిన్త్ ఉమైస్ రజియల్లాహ్ అన్‌హా కూడ ఉన్నారు. వారు జుల్ హులైఫా ప్రాంతానికి చేరుకోగా వారికి ముహమ్మద్ బిన్ అబూబకర్ జన్మించాడు. జుల్ హులైఫా మదీనా నుండి 6, 7 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి ఒక ప్రాంతం. మొత్తానికి హజ్రత్ అబూబకర్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆ విషయాన్ని గూర్చి ఒక కుమారుడు జన్మించిన విషయాన్ని గూర్చి తెలిపారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆదేశించారు. అస్మాను స్నానం చేసి అహ్‌రామ్ కట్టుకొమ్మని, ఆ తరువాత హాజీలు చేయు ప్రతి పనిని చేయమని కేవలం బైతుల్లాహ్‌ను ప్రదర్శించకూడదని మాత్రం తెలుపుము.

(సునన్ నిసాయి, కితాబుల్ మనాసికుల్ హజ్, బాబ్ గుసలు లిల్ ఇహ్‌లాల్ హదీస్ 2664)( ముఅజముల్ బల్దాన్ సంపుటి 2, పుట 339, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉస్ఫాన్ లోయ నుండి ప్రయాణిస్తూ ఇలా అడిగి తెలుసుకున్నారు. ఓ అబూబకర్ ! ఇది ఏ ప్రాంతం! అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఇది ఉస్ఫాన్ లోయ ప్రాంతం అని సమాధానం ఇచ్చారు. హుజూర్ (స) ఇలా అన్నారు. ఇక్కడి నుండి హజ్రత్ హూద్ (అ) హజ్రత్ స్వాలిహ్ (అ)ఖర్జూరపు ఆకులతో తయారు చేయబడిన ముక్కుత్రాడుగల రెండు ఎర్రని ఒంటెలపై పొడుగాటి చొక్కాను ధరించి, నలుపు తెలుపు గల దుప్పటిని కప్పుకొని తల్బియాను పఠిస్తూ బైతుల్ అతీఖ్‌కు హజ్ కొరకు బయలు దేరినారు.

(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 8, పుట 461, ఫి సియాఖ్ హజ్జతుల్ విదా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)

హజ్జతుల్ విదా ప్రయాణంలో ఖుర్బానీ కోసం జంతువులను తీసుకవెళుచున్న వారిలో హజ్రత్ అబూబకర్ రజి కూడ ఒకరు.

(సీరతుల్ హల్బియా సంపుటి 3, పుట 369, బాబ్ హజ్జతుల్ విదా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు: నేను హజ్జతుల్ విదాలో చూసిన దృశ్యమేమనగా, సుహైల్ బిన్ అమర్ ఖుర్బానీ ఇచ్చు చోట నిలబడి ఉన్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖుర్బానీ జంతువులను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమీపంలోకి ఏకం చేసుకుంటున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చేతులతోనే వాటిని ఖుర్బాని ఇచ్చారు. ఆ తరువాత తలనీలాలు తీయు వారిని పిలిపించారు. తమ తల నీలాలను తీయించుకున్నారు. మరల ఇలా తెలిపారు: నేను సుహైల్‌ను చూస్తూనే ఉన్నాను. అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట్రుకలను తన కన్నులకు అద్దుకుంటున్నాడు. అప్పుడు నాకు గుర్తుకు వచ్చిన విషయమేమనగా, ఈ సుహైలే హుదైబియా ఒప్పందం రోజున ఒప్పంద పత్రంపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను బిస్మిల్లాహిర్రహ్మా నిర్రహీంను వ్రాయికుండా అడ్డుకున్నాడు.

హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు: నేను అల్లాహ్ తాలాను స్తుతించాను. అతడే సుహైల్‌కు ఇస్లాంను స్వీకరించుటకు మార్గదర్శకం చేశాడు.

(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పుట 64, ఫి ఘజ్వతు హుదైబియ్యా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993) ఆ తరువాత మార్గదర్శకం పొందడంతోనే అతడు స్వచ్ఛతలో, విధేయతలో అసాధారణ స్థాయిని అధిగమించాడు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చివరి అనారోగ్య సమయంలో హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి నమాజ్‌లు చదువించు విషయంను గూర్చి ఈ విధముగా గలదు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనారోగ్య సమయంలో ప్రజలకు నమాజ్ చదువించమని అబూబకర్ కు తెలియజేయండి అని ఆదేశించారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. నేను ఇలా విన్నవించుకున్నాను. హజ్రత్ అబూబకర్ రజి మీ చోటున నిలబడినచో వారికి దు:ఖము వచ్చును ఫలితముగా ప్రజలకు ఏమి చదివిస్తున్నారో వినబడదు. కావున మీరు హజ్రత్ ఉమర్ రజితో ప్రజలకు నమాజ్ చదువించండి. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. ఆ తరువాత నేను హజ్రత్ హఫ్సాతో కూడ చెప్పించాను. మీరు కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చెప్పండి హజ్రత్ అబూబకర్ రజి మీ చోటున నిలబడినచో ఏడుస్తూంటాడు. కావున ప్రజలు వినబడదు. అందుకోసం హజ్రత్ ఉమర్ రజిను ప్రజలకు నమాజ్ చదువించండి అని ఆదేశించండి . హజ్రత్ హఫ్సా అలాగే చేసింది. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయిష్టతను వ్యక్త పరిచారు. మౌనంగా ఉండండి అని అన్నారు. మీరు యూసుఫ్ కాలం నాటి మహిళలుగా ఉన్నారు. ప్రజలకు నమాజ్ చదువించమని అబూబకర్‌కు తెలియజేయండి అని అన్నారు.

(సహి బుఖారి, కితాబుల్ అజాన్, బాబ్ అహ్‌లుల్ ఇల్మ్ వల ఫజల్ అహఖ్ఖ్ బిల్ అమానాతి, హదీస్ 679)

మరణానికి ముందు ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్యానికి గురైనారు. ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ రజి సమీపంలో లేకుండెను. కావున హజ్రత్ బిలాల్ రజి హజ్రత్ ఉమర్‌రజిను నమాజ్ చేయించండి అని కోరారు. హజ్రత్ ఉమర్ రజి నమాజ్ చేయిస్తున్న శబ్దం వినబడగానే అబూబకర్ ఎక్కడా? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగారు. ఆపై అబూబకర్ కాకుండా మరొకరు నమాజ్ చదివించడాన్ని అల్లాహ్ మరియు ముసల్మానులు ఇష్టపడరు అని అన్నారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజిను పిలిపించారు. వారు హజ్రత్ ఉమర్ రజి నమాజ్ చదువించిన తరువాత చేరుకున్నారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్యంగా ఉన్న రోజు నుండి హుజూర్ (స) మృతి చెందిన రోజు వరకు హజ్రత్ అబూబకర్ రజియే నమాజ్‌ను చదువించే వారు.

(అల్ ఇస్తియాబ్, ఫి మాఅరుఫతుల్ అస్‌హాబ్, సంపుటి 3, ప ఉట 96-97, హర్ఫుల్ అయిన్, మక్తబ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2002)

హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తన అనారోగ్య సమయంలో హజ్రత్ అబూబకర్ రజిను ప్రజలకు నమాజ్ చదువించుమని కోరారు. కావున వారు నమాజ్ చదువించారు. ఉర్వా ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఆరోగ్యము కుదుట పడిందని భావించిన రోజున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్‌కు వచ్చారు. అప్పటికే హజ్రత్ అబూబకర్ రజి నిలబడి ప్రజలకు నమాజ్ చదువిస్తున్నారు. హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ (స)ను చూడగానే వెనుకకు రావడానికి ప్రయత్నించారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడే ఉండి నమాజ్ చదువించుము అని సైగా చేశారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజికు సమానంగా ప్రక్కనే కూర్చున్నారు. హజ్రత్ అబూబకర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్‌తో పాటు నమాజ్ చదువేవారు. ప్రజలు హజ్రత్ అబూబకర్ రజి నమాజ్ తో పాటు నమాజ్ చదువేవారు.

(సహి బుఖారిచ కితాబుల్ అజాన్, బాబ్ మన్ ఖామ ఇల జునుబిల్ ఇమామ లిఅలతు... హదీస్ 683)

ఇది బుఖారికి చెందిన కథనము. సహి బుఖారిలో మరొక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ అన్సారి రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ అబూబకర్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్యంగా ఉన్న సమయంలో ప్రజలకు నమాజ్ చదువించేవారు. అలా సోమవారం వచ్చింది. వారు నమాజ్ చదవడానికి వరుసలలో నిలబడి ఉన్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ గది యొక్క పరదాను ప్రక్కకు జరిపారు. హుజూర్ (స) నిలబడి మమ్ములను చూస్తున్నారు. ఒక విధముగా చూసినచో హుజూర్ (స) ముఖము పవిత్ర ఖుర్ఆన్ యొక్క పుటవలే కనిపించసాగింది.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సంతోషంతో చిరునవ్వు నవ్వారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చూసే క్రమంలో మేము సంతోషంలో ఎక్కడ నమాజ్‌ను మర్చిపోతామో అని భయపడ్డాము. అంతలోనే హజ్రత్ అబూబకర్ రజి వెనుక వరుసలో కలసిపోవడానికి వెనుకకు జరుగసాగెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదువించుటకు వస్తున్నారని వారు రజి భావించారు. కాని

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ నమాజ్‌ను పూర్తిగా చదువించుము అని సైగా చేసి పరదాను క్రిందికి వేశారు. ఆ రోజే హుజూర్ (స) మృతి చెందారు.

(సహి బుఖారి, కితాబుల్ అజాన్, బాబ్ అహ్లుల్ ఇల్మ్ వల్ ఫజల్ అహఖ్ఖు బిల్ అమానాతి, హదీస్ 680)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మొదటి కథనమును గూర్చి ఒకచోట ఈ విధముగా తెలిపారు: “ హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: హుజూర్ (స) అనారోగ్యముగా ఉన్న సమయంలో బలహీనత కారణంగా నమాజ్ చదువించలేక పోయారు. అందుకే హుజూర్ (స) హజ్రత్ అబూబకర్ రజిను నమాజ్‌ను చదువించమని ఆదేశించారు. హజ్రత్ అబూబకర్ రజి నమాజ్ చదువించడం ప్రారంభించగానే హుజూర్ (స)కు కొంత ఉపశమనం కల్గినట్లైయింది. ఫలితముగా హుజూర్ (స) కూడ నమాజ్ కొరకు బయటికి వచ్చారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజిను నమాజ్ చదువించమని ఆదేశించగా వారు రజి నమాజ్‌ను ప్రారంభించారు. ఆ సమయంలో హుజూర్ (స) కొంత ఉపశమనాన్ని పొందడంతో హుజూర్ (స) ఇద్దరు వ్యక్తుల సహాయంతో బయటికి వచ్చారు. ” మరల ఇలా తెలిపారు: “ నా కన్నుల ముందు ఆ దృశ్యం ఇంకా కదలాడుతూనే ఉన్నది. తీవ్ర బాధ వలన హుజూర్ (స) పాదాలు నేలను త్రాకుతూ పోతున్నాయి. హుజూర్ (స)ను చూసి హజ్రత్ అబూబకర్ రజి వెనుకకు జరుగుటకు ప్రయత్నించారు. ఆ విషయాన్ని గ్రహించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజిను తన చోటనే నిలబడాలని సైగతో తెలిపారు. ఆ తరువాత హుజూర్ (స)ను హజ్రత్ అబూబకర్ రజి ప్రక్కకు తీసుకవెళ్ళి కూర్చోబెట్టారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదువించడం ప్రారంభించారు. హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ (స) నమాజ్‌తో నమాజ్ చదవడం ప్రారంభించారు. మిగిలిన వారు హజ్రత్ అబూబకర్ రజి నమాజ్‌ను అనుసరించారు.

(సీరతున్నబీ (స) అన్వారుల్ ఉలూమ్, సంపుటి 1, పుట 506-507)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణంను గూర్చి ఒక చోట ఉర్వా బిన్ జుబైర్ దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సతీమణీ హజ్రత్ ఆయిషా రజి గారిని ఆధారం చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ రజి సుఖ్ ప్రాంతంలో ఉన్నారు. అనగా సుఖ్ అనేది ఒక గ్రామీన ప్రాంతం. ఈ వార్త విని హజ్రత్ ఉమర్ రజి నిలబడ్డారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన సమయానికి హజ్రత్ అబూబకర్ రజి అక్కడే లేరు. కాని హజ్రత్ ఉమర్ రజి ఉన్నారు. వారు లేచి నిలబడ్డారు. ఆపై ఇలా అన్నారు. అల్లాహ్ ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందలేదు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా అనేవారు. అల్లాహ్ ప్రమాణం! అల్లాహ్ తప్పకుండా వారికి ప్రాణాలు పోస్తాడని, కొందరి కాళ్ళు చేతులను నరికి వేస్తారనే విషయం నా మనస్సులో బలంగా నాటుక పోయింది. అంతలోనే హజ్రత్ అబూబకర్ రజి వచ్చారు. వారు రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖము పై నుండి దుప్పటిని ప్రక్కకు జరిపారు. హుజూర్ (స)ను ముద్దాడారు. ఆపై ఇలా అన్నారు. నా తల్లి దండ్రులు మీ కోసం అంకితం అగుదురు గాకా!. మీరు ప్రాణాలతో ఉన్నప్పుడు మరణించినప్పుడు పవిత్రులు, పరిశుభ్రముగానే ఉన్నారు. నా ప్రాణాలు అరచేతిలో ఉన్నటు వంటి దేవుని ప్రమాణం! అల్లాహ్ ఎన్నడు మీకు రెండు సార్లు మరణాన్ని ప్రసాదించడు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి బయటి వచ్చారు. ఆపై ఇలా అన్నారు. ఓ ప్రమాణం చేయువాడా! ఆగుము. అనగా హజ్రత్ ఉమర్ రజిను ఆగుము అని అన్నారు. హజ్రత్ అబూబకర్ రజి సంభాషణలు ప్రారంభించగానే హజ్రత్ ఉమర్ రజి కూర్చుండి పోయారు. హజ్రత్ అబూబకర్ రజి అల్లాహ్‌ను స్తూతించిన తరువాత ఇలా అన్నారు: అలా మన్ కాన యఅబుదు ముహమ్మదన్ సల్లల్లాహు అలైహి వసల్లమ ఫ ఇన్న ముహమ్మదన్ ఖద్ మాత వమన్ కాన యఅబుదుల్లాహ్ ఫ ఇన్నల్లాహ్ హయ్యున్ లా యమూతు చూడండి! ఎవరైతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను పూజించేవారో వారు శ్రద్ధగా వినండి ముహమ్మద్ (స) నిశ్చయముగా మృతి చెందారు. కాని ఎవరైతే అల్లాహ్‌ను పూజిస్తారో వారు గుర్తుంచుకోండి అల్లాహ్ అజేయుడు, అతనికి ఎన్నడు మరణం ఉండదు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి ఈ సూక్తిని చదివి వినిపించారు. ఇన్నక మయ్యితున్ వ ఇన్నహుం మయ్యితూన (అజ్జుమర్:31) మీరు కూడ మృతి చెందుతారు, వారు కూడ మృతి చెందుతారు. ఆ తరువాత ఈ సూక్తిని చదివి వినిపించారు. వమా ముహమ్మదున్ ఇల్లా రసూలున్ ఖద్ ఖలత్ మిన్ ఖబ్‌లిహిర్రుసులు అఫ ఇన్ మ్మాత అవ్ ఖుతిల అన్‌ఖలబ్‌తుం అలా అఖాబికుం వ మిన్ యన్‌ఖలిబు అలా అఖిబైహి ఫలన్ యజుర్రుల్లాహ్ షైయిఅన్ వస యజ్‌జియల్లాహు ష్షాకిరీన్ (ఆలే ఇమ్రాన్: 145) ముహమ్మద్ కేవలం ఒక ప్రవక్త. నిశ్చయముగా అతని కంటే పూర్వ ప్రవక్తలందరు మృతి చెందారు. అతడు మృతి చెందినను, లేక నిహతుడైనను మీరు మీ కాలికి బుద్ధి చెప్పి వెనుకకు మరులుదురా? వెనుకకు మరలినవాడు అల్లాహ్‌కు ఎన్నడు ఎలాంటి నష్టమును చేకూర్చలేడు. కృతజ్ఞతా బద్ధులైన వారికి అల్లాహ్ నిశ్చయముగా తగిన ప్రతిఫలమును ప్రసాదించును. కథకుడు మరల ఇలా తెలిపాడు. ఈ సూక్తిని వినగానే ప్రజలందరు ఎక్కిఎక్కి పడి ఏడ్చారు.

(సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబు న్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ ఖౌలన్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం లౌ కుంత ముత్తఖిజ ఖలీలన్, హదీస్ 3667-3668)

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు: అల్లాహ్ ప్రమాణం! హజ్రత్ అబూబకర్ రజి ఆ సూక్తి చదివి వినిపించే అంత వరకు ఆ సూక్తిని అల్లాహ్ తాలా అవతరింపజేశాడనే విషయాన్ని ప్రజలు గుర్తించలేక పోయారన్నట్లుగా ఆ సమయంలో వాతవరణం నెలకొన్నది. ఒక విధముగా చూసినచో వారి రజి నుండి ప్రజలు ఆ సూక్తిని నేర్చుకున్నట్లుగా ఉన్నారు. ఆ తరువాత ప్రజలలో ఎవరి నోటి నుండి విన్నా కూడ ఈ సూక్తియే వినిపించసాగింది. కథకుడు మరల ఇలా తెలిపాడు: సయీద్ బిన్ ముసయ్యబ్ నాకు ఈ విషయాన్ని తెలిపాడు. హజ్రత్ ఉమర్ రజి అన్నారు. అల్లాహ్ ప్రమాణం! హజ్రత్ అబూబకర్ రజి ఆ సూక్తిని పఠిస్తుండగా వినడంతోనే నా కాళ్ళు భయంతో వణిపోయాయి. నేను నేలపై కూర్చిండిపోయాను. హజ్రత్ అబూబకర్ రజి ఆ సూక్తిని చదివి వినిపించగానే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారని నేను కూడ విశ్వసించాను.

(సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ మర్జ్‌న్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం వ వఫాతుహు హదీస్ 4454)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి ప్రక్కనుండి వెళ్ళుచున్నారు. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందలేదు అని, దాంబికులను హతమార్చనంత వరకు హుజూర్ (స) మృతి చెందరు అని పలుకుచున్నారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఇలా అన్నారు. వారు అనగా అనుచరులు ఈ మాటను విని ఆనందించ సాగారు. ఆపై తమ తలను ఎగరవేయసాగారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. ఓ వ్యక్తి! నిశ్చయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. హజ్రత్ ఉమర్ రజిను ఉద్దేశిస్తూ ఇలా అన్నారు. నిశ్చయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. అల్లాహ్ తాలా తెల్పిన ఈ విషయాన్ని నీవు వినలేదా?. అల్లాహ్ తాలా ఇలా తెల్పినాడు. ఇన్నక మయ్యితున్ వ ఇన్నహుం మయ్యితూన్ (అజ్జుమర్: 31) మీరు కూడ మృతి చెందుతారు, వారు కూడ మృతి చెందుతారు. మరల ఇలా తెలిపారు: వమా జఅల్‌నా లి బషరిన్ మ్మిన్ ఖబ్‌లికల్ ఖుల్‌ద (అన్బియా: 35) మేము ఏ మానవునికి కూడ నీ కంటే ముందు శాశ్వతమైన జీవితాన్ని ప్రసాదించలేదు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి మెంబర్‌పై నిలబడ్డారు. ప్రసంగించారు. మొత్తానికి ఈ హదీస్‌ను విశ్లేషిస్తూ అబూ అబ్దుల్లాహ్ ఖర్తబీ ఇలా తెలిపారు: ఈ విషయం హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి గారి వీరత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుంది. వారి వీరత్వం ఎంత గొప్పదనగా, సమస్యలు ఎదురవుచున్న సమయంలో మనస్సును నిలకడగా ఉంచుకోవడం జరిగింది. ఆ సమయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరణం కంటే మరే సమస్య ముసల్మానులపై భారంగా లేకుండెను. కాని ఆ సమయంలో వారు రజి ఎంతో వీరత్వాన్ని, విజ్ఞానాన్ని ప్రదర్శించారు.

(అల్ మవాహిబు లిద్దునియా, సంపుటి 4, పుట 547, అల్ మక్తబల్ ఇస్లామీ 2004)

రెండు లక్షణాలు బహిర్గతమయ్యాయి. ఒకటి అపాయములో వీరత్వం బహిర్గతమైనది, రెండవది ఖుర్‌ఆన్ కరీం సూక్తిని విశ్లేషించిన విధానం ద్వారా వారి

విజ్ఞానం కూడ బహిర్గతమైనది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: " అహ్‌దీస్ గ్రంథాలను మరియు చారిత్రక గ్రంథాలలో ఈ విధముగా ఒక కథనము గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణ వార్త అనుచరులపై ఎంతగా ప్రభావితాన్ని చూపిందనగా వారు ఒక్కసారిగా అభద్రతకు గురైనారు. కొందరైతే మాట్లాడలేక పోయారు. మరి కొందరు నడలేక పోయారు. మరి కొందరు తమ తెలివి తేటలను అదుపులో ఉంచుకోలేక పోయారు. మరి కొందరు ఎంతగా ప్రభావితులైనారనగా వారు కొన్ని రోజులలోనే ఆ బాధను తట్టుకోలేక మృతి చెందారు. హజ్రత్ ఉమర్ రజి పై కూడ ఆ ఆపద ఎంతటి ప్రమాదాన్ని చూపిందనగా వారు రజి హుజూర్ (స) మృతిచెందారనే వార్తను జీర్ణించుకోలేక పోయారు. ఖడ్గము చేత పట్టుకొని నిలబడ్డారు. ఆపై ఇలా అన్నారు. ఒకవేళ ఎవరైన రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారని పలికినచో నేను అతని తలను నరికివేస్తాను. హుజూర్ (స) మూసా (అ) వలే పిలువబడ్డారు. వారు 40 రోజుల తరువాత తిరిగి వచ్చినట్లే కొంత కాలం తరువాత హుజూర్ (స) కూడ తిరిగి వస్తారు. హుజూర్ (స)పై ఆరోపణలు చేయువారిని, దాంబికులను హుజూర్ (స) హతమార్చుదురు. హుజూర్ (స) వారిని సిలువపై శిక్షించెదరు. ఎంత బలంగా వారు రజి ఈ అభిప్రాయాన్ని వ్యక్తపర్చుతున్నారనగా అనుచరులలో ఎవరు కూడ వారిని ఖండించ లేక పోయారు. వారి రజి " అనగా హజ్రత్ ఉమర్ రజి "ఈ ఉత్సాహాన్ని చూసి అనుచరులకు కూడ వారు రజి చెప్పునదే అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందలేదు ను నిజమని భావించసాగారు. కావున వారి ముఖాలలో ఆనందపు ఆనవాళ్ళు కనిపించ సాగాయి. వారు తలను క్రిందికి వేసుకొని కూర్చొని ఉండవచ్చును లేదా సంతోషంతో వారు తలను ఎత్తి కూర్చొని ఉండవచ్చును. ఆ స్థితిని గమనించిన కొందరు ముందు చూపు గల అనుచరులు ఒక అనుచరుడిని పరుగెత్తుకుంటూ హజ్రత్ అబూబకర్ రజిను పిలుచుకొని రమ్మని పంపారు. ఆ మధ్యలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆరోగ్యం కొంత కుదుట పడగానే వారు రజి హుజూర్ (స)తో అనుమతి తీసుకొని సమీపంలోఉన్నటు వంటి ఒక గ్రామానికి వెళ్ళారు. " త్వరగా తీసుకరమ్మని పంపారు. " ఆ అనుచరుడు కొంత దూరం బయలు దేరగానే హజ్రత్ అబూబకర్ రజి వారికి ఎదరుగా వస్తున్నారు. " వారు రజి తిరిగి వస్తున్నారు. " వారిని చూడగానే వారి కన్నులో నుండి కన్నీరు కారసాగింది. " సమాచారం ఇవ్వడానికి వెళ్ళుతున్న అనుచరుడికి " ఉద్వేగాన్ని దిగమింగుకోలేక బోరున ఏడ్చాడు. హజ్రత్ అబూబకర్ రజి ఏమి జరిగిందో అర్థం చేసుకున్నారు. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతిచెందారా? అని ఆ అనుచరుడిని అడిగారు. అందుకు ఆ అనుచరుడు ఎవరైన రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారని పలికినచో అతని తల నరుకుతాను అని హజ్రత్ ఉమర్ రజి హెచ్చరిస్తున్నాడు అని సమాధానం ఇచ్చాడు. అందుకు వారు రజి " హజ్రత్ అబూబకర్ రజి "ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి చేరుకున్నారు. హుజూర్ (స) ముఖముపై ఉన్నటు వంటి దుప్పటిని తీసి చూశారు. హుజూర్ స నిజముగానే మృతి చెందారని గ్రహించారు. తమ ప్రియనేస్తం వదిలి వెళ్ళిపోయారనే బాధ వలన వారి కన్నుల నుండి కన్నీరు కారింది. ఆ క్రమంలోనే వారు రజి క్రిందికి వంగి హుజూర్ (స) నుదటిని హజ్రత్ అబూబకర్ రజి ముద్దాడారు. ఆపై ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! అల్లాహ్ తాలా ఎన్నడు మీకు రెండు సార్లు మరణాన్ని ప్రసాదించడు. మరే ప్రవక్త మరణం ద్వారా చేకూరని నష్టం మీ మరణంతో ఈ ప్రపంచానికి చేకూరింది. మీ ఉనికి మీ వ్యక్తిత్వం కన్న గొప్పది. మీరు ఎంత గొప్ప వారనగా ఏ శోకం కూడ మీరు విడిపోయారనే బాధను తగ్గించలేదు. ఒకవేళ మీ మరణాన్ని అడ్డుకునే శక్తి మాకు ఉన్నచో మేమందరం మా ప్రాణాలను అర్పించి అయినా మీ మరణాన్ని అడ్డుకునేవారము.

ఈ భావాలను వ్యక్త పర్చిన తరువాత మరల వారు రజి హుజూర్ (స) ముఖముపై దుప్పటిని కప్పినారు. ఆపై హజ్రత్ ఉమర్ రజి అనుచరులతో కూటమిగా కూర్చొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందలేదు, ప్రాణాలతోనే ఉన్నారని అంటున్న చోటుకు వచ్చారు. అక్కడికి చేరుకొని వారు రజి హజ్రత్ ఉమర్ రజితో ఇలా అన్నారు. మీరు రజి కొంత సమయం మౌనంగా ఉండండి. కాని ఉమర్ రజి వారి మాటను పట్టించుకోకుండానే తమ అభిప్రాయాన్ని కొనసాగిస్తున్నారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి మరోవైపు జరిగి ప్రజలను ఉద్దేశించి ఇలా ప్రసంగించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజానికి మృతి చెందారు. ఈ మాట వినగానే అనుచరులు హజ్రత్ ఉమర్ రజిను వీడి అబూబకర్ రజి చుట్టు గుమికూడసాగారు. చివరికి హజ్రత్ ఉమర్ రజి కూడ అబూబకర్ రజి ప్రసంగాన్ని వినసాగారు. వారు రజి " హజ్రత్ అబూబకర్ రజి " ముందుగా తెల్పినట్లుగా ఇలా ప్రసంగించారు. వమా ముహమ్మదున్ ఇల్లా రసూలున్ ఖద్ ఖలత్ మిన్ ఖబ్‌లిహి ర్రుసులు అఫ ఇన్ మాత అవ్ ఖుతిల అన్‌ఖలబ్‌తుం అలా ఆఖాబికుం వ మన్ యన్‌ఖలిబ్ అలా అఖిబైయిహి ఫలన్ యజుర్రల్లాహ్ షైయిఅన్. వస యజ్‌జియల్లాహు ష్షాకిరీన్ – యా అయ్యు హన్నాసు మన్ కాన యఅబుదు ముహమ్మదన్ ఖద్‌మాత వమన్ కాన యఅబుదుల్లాహ్ ఫ ఇన్నల్లాహ్ హయ్యున్ లా యమూతు. అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఒక ప్రవక్త. వారి కంటే ముందు ప్రవక్తలందరు కూడ మృతి చెందారు. ఒకవేళ వారు మృతి చెందినచో లేదా నిహతుడైనచో మీరు మీ కాలికి బుద్ధి చెప్పి తిరిగి పోవుదురా?. వాస్తవమేమనగా మీరు కూడ మృతి చెందుతారు, వారు కూడ మృతి చెందుతారు. ఓ ప్రజలారా! ఎవరైతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను పూజించేవారో వారు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారనే విషయాన్ని తెలుసుకోండి, ఎవరైతే అల్లాహ్‌ను ఆరాధించేవారో వారు అల్లాహ్ అజేయుడని అతనికి ఎన్నడు మరణం రాదని తెలుసుకోండి. ఎప్పుడైతే వారు రజి " హజ్రత్ అబూబకర్ రజి" పైన పేర్కొనబడిన రెండు సూక్తులను చదివి వినిపించారో, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారని ప్రజలకు వివరించారో అప్పుడు అనుచరులకు కూడ వాస్తవం అర్థమైపోయింది. అప్పుడు వారు ఒక్కసారిగా గుక్కపెట్టి ఏడ్వసాగారు. హజ్రత్ ఉమర్ రజి కూడ స్వయముగా ఇలా తెలిపారు. హజ్రత్ అబూబకర్ రజి ఖుర్‌ఆన్ సూక్తులను చదివి హుజూర్ (స) మృతి చెందారు అని నిరూపించగానే ఆ రెండు సూక్తులు ఆ రోజే అవతరించాయి అనట్లుగా నాకు అనిపించింది. నా మోకాళు ్ళ నా తల ను మోయలేక పోయాయి. నా కాళ్ళు తప్పటడుగులు వేయసాగాయి. నేను నాకు తెలియకుండానే ఆ బాధ వలన నేలపై పడిపోయాను.

(దావతుల్ అమీర్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 7, పుట 345-347)

ఈ అంశాన్నే ఆధారము చేసుకొని ముసల్మానులు మొదటి సారిగా ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ విషయాన్ని గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ముందు వచ్చిన ప్రవక్తలందరు మృతి చెందారు. వారిలో మసీహ్ కూడ ఉన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని ముసల్మానులు ఆందోళన చెందారు. ఈ ఆపదను వారు తట్టుకోలేక పోయారు. హజ్రత్ ఉమర్ రజి ఈ ఆపదకే ఆందోళన చెందుతూ తన ఖడ్గమును చేత పట్టుకొని ఎవరైతే రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారని పలకుతారో వారి తలను నరుకుతాను అని పలుకసాగారు. ఆపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందలేదని, హజ్రత్ మూసా (అ) వలే దేవున్ని కలవడానికి వెళ్ళారని, కొన్ని రోజుల తరువాత మరల తిరిగి వస్తారని, దాంబికులను అంతమొందిన తరువాతయే హుజూర్ (స) మృతి చెందుతారని కూడ పలుకసాగారు. ఒక విధముగా చూసినచో దాంబికులు అంతమొందనంత వరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందరు అనేది వారి సిద్ధాంతం. ఎందుకనగా హుజూర్ (స) మృతి చెందిన సమయం నాటికి దాంబికులు ప్రాణాలతోనే ఉన్నారు. కావున హుజూర్ (స) మృతి చెందలేదని వారు భావించసాగారు. హజ్రత్ అబూబకర్ రజి ఆ సమయంలో మదీనాకు సమీపంలో ఉన్నటు వంటి ఒక గ్రామానికి ఏదో పనిపై వెళ్ళారు. మొత్తానికి తిరిగి వచ్చారు. నేరుగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి చేరుకున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రదమైన భౌతికకాయాన్ని చూశారు. హుజూర్ (స) మృతి చెందారు అని నమ్మినారు. ఆ తరువాత వారు రజి అల్లాహ్ తాలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు రెండు మరణాలు ఇవ్వడు అని పలుకుతూ బయటికి వచ్చారు. అనగా ఒకటి శారీరక మరణం, రెండవది ఆధ్యాత్మిక మరణం. అనగా హుజూర్ (స) మరణవార్తను విని ముసల్మానులు చెల్లాచెదరు కావడం. ఆ తరువాత వారు రజి నేరుగా అనుచరులు గుమికూడిన ప్రాంతానికి వెళ్ళారు. ఆపై ప్రజలతో నేను మీతో మాట్లాడదలిచాను అని అన్నారు. హజ్రత్ ఉమర్ రజి ఖడ్గమును చేత పట్టుకొని నిలబడ్డారు. ఎవరైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారని పలికినచో నేను అతని తలను నరికి వేస్తాను అనే సంకల్పంతో నిలబడి ఉన్నారు. హజ్రత్ అబూబకర్ రజి నిలబడ్డారు.

వారు రజి ప్రజలతో ఈ విధముగా సంభాషించారు. మన్ కాన మిన్ కుం యఅబుదూ ముహమ్మదన్ ఫ ఇన్న ముహమ్మదన్ ఖద్ మాత వ మన్ కాన మిన్‌కుం యఅబుదుల్లాహ్ ఫ ఇన్నల్లాహ్ హయ్యున్ లా యమూతు అనగా ఎవరైతే ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను పూజించేవారో వారు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారని తెలుసుకోండి. ఎవరైతే అల్లాహ్ తాలాను ఆరాధించేవారో వారు సంతోషించండి. ఎందుకనగా అల్లాహ్ తాలా అజరుడు, అతనికి మరణం ఉండదు.

మరల వారు రజి ముందుగా ప్రస్తావించినట్లుగా పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఈ సూక్తిని చదివి వినిపించారు. వమా ముహమ్మదున్ ఇల్లా రసూలున్ ఖద్ ఖలత్ మిన్ ఖబ్‌లిహి ర్రుసులు అఫ ఇన్ మాత అవ్ ఖుతిల అన్ ఖలబ్‌తుం అలా అఅ్ఖాబికుం – ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలా యొక్క ప్రవక్త. వారి కంటే ముందు ప్రవక్తలందరు మృతి చెందారు. అలాంటప్పుడు వారు (స) ఎందుకు మృతి చెందరు. ఒకవేళ వారు (స) మృతి చెందినచో లేదా నిహతుడైనచో మీరు మీ కాలికి బుద్ధి చెప్పి తిరిగి పోవుదురా?. ఇస్లాం వదిలి వేయుదురా?. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఈ సూక్తిని చదివి వినిపించగానే నాకు జ్ఞానోదయమైనది. పైగా ఆ సూక్తి అప్పుడే అవతరించినట్లుగా అనిపించినది. అదే విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినట్లుగా నాకు తెలిసింది. ఫలితముగా నా కాళ్ళు కంపించసాగాయి. నేను నేలపై పడిపోయాను. ఈ విషయాన్ని తెల్పి హజ్రత్ మసీహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: ఇదే అనుచరులందరు ఏకమైన ఏకాభిప్రాయానికి వచ్చిన సందర్భం. ఎందుకనగా ఆ సమయంలో అనుచరులందరు అక్కడే ఉన్నారు. ఇలాంటి సందర్భము ముసల్మానులకు అంతకు ముందు ఎన్నడు రాలేదు. తరువాత కాలంలో కూడ ముసల్మానులు ఇలా ఏకాభిప్రాయంపై ఏకం కాలేదు. ఆ సమావేశంలో హజ్రత్ అబూబకర్ రజి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం అల్లాహ్ ప్రవక్త, వారి కంటే ముందు వచ్చిన దైవ ప్రవక్తలందరు మృతి చెందారు. కావున హుజూర్ (స) మృతి చెందడం కూడ ఆశ్చర్యకరమైన విషయమేమి కాదు. అనుచరులందరు వారి అభిప్రాయాన్ని ఏకీభవించారు.

(మస్అల వహీ వ నబువ్వత్ కే ముతఅల్లుక్ ఇస్లామీ నజరియా, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 23, పుట 327-328)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తాలా అన్‌హును ఆధారం చేసుకొని ఈ విధముగా తెల్పుచున్నారు: “ హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజిగారు ఈ సమాజానికి ఎనలేని ఉపకారాన్ని అందించారు. అందుకు ఎన్ని కృతజ్ఞతలు తెల్పిన తక్కువయే అగును. ఒకవేళ వారు రజి అనుచరులందరిని మస్జిదే నబ్వీలో ఏకం చేసి ఈ సూక్తిని అనగా గత ప్రవక్తలందరు మృతి చెందారు అని వినిపించక పోయినచో ఈ సమాజం నాశనమైపోయేది. ఎందుకనగా ఇలాంటి పరిస్థితులలో నేటి కాలపు అజ్ఞాన ఉలమాలు హజ్రత్ ఈసా అలైహిస్సలాం నేటికి సజీవంగానే ఉన్నారని అనుచరులు రజియల్లాహ్ అన్‌హులు భావించేవారని వాదించేవారు. కాని సిద్దీఖే అక్బర్ పైన పేర్కొనబడిన సూక్తిని పఠించి గత ప్రవక్తలందరు మృతి చెందారనే విషయంపైనే అనుచరులందరు ఏకమయ్యారని , అంతేగాకుండా ఆ ఏకాభిప్రాయంపై కవితలు కూడ వ్రాసారని నిరూపించారు. అబూబకర్ ఆత్మపై అల్లాహ్ తాలా వేలాది కరుణలను వర్షం వలే కురిపించును గాకా!. వారు ఆత్మలన్ని నాశనం కాకుండా కాపాడినారు. ఈ ఏకాభిప్రాయంలో అనుచరులందరు పాల్గొన్నారు. ఒక్క అనుచరుడు కూడ భిన్నభిప్రాయాన్ని వ్యక్త పర్చలేదు. ఇదే అనుచరుల మొదటి ఏకీకృత సమీకరణ. ఎంతో అరుదైన కృతజ్ఞత పూర్వకమైన కార్యక్రమము. అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు మరియు మసీహ్ మౌవూద్ ల మధ్య ఒక పోలిక గలదు. అదేమనగా ఇరువురుని గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఒకే రకమైన వాగ్దానంను చేశాడు. అదేమనగా, ఎప్పుడైతే ఇస్లాంపై భయంకర పరిస్థితులు వచ్చిపడుతాయో, ముసల్మానులు భ్రష్టత్వంను అనుసరించడం ప్రారంభిస్తారో అప్పుడే వారిని అవతరింపజేయును. కావున హజ్రత్ అబూబకర్ మరియు మసీహ్ మౌవూద్ కాలంలో అలాగే జరిగాయి. అనగా హజ్రత్ అబూబకర్ రజి కాలంలో ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి వలన వందలాది అజ్ఞాన అరబ్‌లు భ్రష్టత్వంను అనుసరించారు. కేవలం రెండు మస్జిద్‌లే ప్రజలే మిగిలిపోయారు. వాటిలోనే నమాజ్ సల్పుచుండేవారు. హజ్రత్ అబూబకర్ రజి మరల వారిని ఇస్లాంపై స్థిరపర్చినాడు. అదే విధముగా మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలంలో లక్షలాది ముసల్మానులు ఇస్లాంను వీడడం ప్రారంభించి క్రైస్తవ ధర్మాన్ని స్వీకరించడం ప్రారంభించారు. ఈ రెండు స్థితులను ఖుర్ఆన్ షరీఫ్‌లో పేర్కొనడం జరిగింది. అనగా భవిష్యవాణి రూపంలో ప్రస్తావించడం జరిగింది. ”

(జమీమ బరాహీనే అహ్మదియ్య భాగం 5, రూహానీ ఖజాయిన్ సంపుటి 285-286 అనుబంధం)

హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలను గూర్చి ఈ విధముగా గలదు. అనుచరులకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతిని గూర్చి వార్త తెలియగానే అన్సార్‌లు సఖీఫా బనూ సఅద గృహంలో ఏకమయ్యారు. ఈ సమూహంతో ఖిలాఫత్‌కు చెందిన ఆంశంను గూర్చి చర్చించడం జరిగింది. అన్సార్ లందరు ఖజ్‌రజ్ మార్గదర్శకుడైన సఅద్ బిన్ ఉబాదహ్ గృహంలో ఏకమయ్యారు.

(సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వక్తిత్వం మరియు వ్యవహార శైలి, అలీ ముహమ్మద్ సిలాబి పుట 174)

హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజి ఆ రోజులలో అనారోగ్యంతో ఉన్నారు. వారు అన్సార్‌ల త్యాగాలు మరియు ఇస్లాం కోసం చేసిన సేవలను గూర్చి వివరముగా ప్రస్తావించుతూ వారిని ఖిలాఫత్‌కు అర్హులుగా నిర్ణయించారు. కాని అన్సార్‌లు మాత్రం హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజినే ఖలీఫా కొరకు సరైన వ్యక్తిగా ప్రకటించారు. కాని అన్సార్‌లు ఇంకా వారి బైఅత్ చేయలేదు. అంతలోనే వారిలో ఒకరు ఒకవేళ ముహాజిర్లు వారి ఖిలాఫత్‌ను అంగీకరించనిచో పరిస్థితులు ఎలా ఉంటాయి? అని ప్రశ్నను లేవనెత్తారు. అందుకు మరొక వ్యక్తి అలాగైనచో అన్సార్‌లలో నుండి ఒకరిని ఖలీఫగా, ముహాజిర్లలో నుండి ఒకరిని ఖలీఫాగా ఎన్నుకుందాము అని సమాధానం ఇచ్చాడు. కాని హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజి ఇట్టి చర్యను బనూ ఔస్ వారి బలహీనతగా పేర్కొన్నారు. అన్సార్‌లు సఖీఫా బనూ సఅదాలో ఖిలాఫత్‌ను గూర్చి చర్చించుకొనుచుండగా హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి మరియు ఇతర గొప్ప గొప్ప అనుచరులు మస్జిద్ నబ్వీలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి పట్ల ప్రగాఢ సంతాపంను తెల్పు కార్యక్రమములో ఉన్నారు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి, హజ్రత్ అలీ రజి మరియు ఇతర దైవ ప్రవక్త కుటుంబీకులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జనాజ మరియు సమాధి కి చెందిన ఆంశాలను, ఏర్పాట్లను చేపట్టు కార్యక్రమములో నిమగ్నమైపోయారు. ఎవరికి కూడ ఖిలాఫత్‌ను గూర్చిన ఆలోచనయే కలుగలేదు. అన్సార్‌లు ఖిలాఫత్‌ను గూర్చి చర్చించడం కోసం ఏకమైన విషయాన్ని, అన్సార్‌లలో నుండి ఒకరిని ఖలీఫాగా ప్రకటించాలని కోరుకునే విషయాన్ని గూర్చి వీరు అజ్ఞానంలోనే ఉన్నారు.

(సిద్దీఖే అక్బర్, ముహమ్మద్ హుసైన్ హైకల్, అనువాదం, అంజుం సుల్తాన్ షఅబాజ్, పుట 85-86, షిర్కత్ ప్రింటింగ్ ప్రెస్ లాహోర్)

తబ్ఖాతే కుబ్రాలో ఈ విధముగా లిఖించబడి యున్నది. హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి వద్దకు చేరుకొని మీరు మీ చేతిని చాపండి నేను మీ బైఅత్ చేస్తాను అని అన్నారు. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన నోటి నుండి ఈ సమాజానికి మీరు న్యాసవంతులనే పదాలు వెలువడ్డాయి అని కూడ అన్నారు. అందుకు హజ్రత్ అబూఉబైదహ్ రజి హజ్రత్ ఉమర్ రజితో మీరు ఇస్లాంను స్వీకరించిన నాటి నుండి నేటి వరకు ఇలాంటి అజ్ఞాన చర్యను నేను ఎప్పుడు మీలో చూడలేదు. నీవు నా బైఅత్ చేస్తావా?. నిజానికి మీలో సిద్దీఖ్ మరియు సాని ఇస్నైన్ అనగా హజ్రత్ అబూబకర్ రజి ఉన్నారు కదా!.

(తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 135, జికర్ బైఅత్ అబూబకర్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990)

ఈ సంభాషణల మధ్యలోనే వారికి అన్సార్‌లు ఏకమైన విషయం తెలిసింది. అప్పుడు హజ్రత్ ఉమర్‌రజి హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి కు ఒక ముఖ్యమైన పని ఉన్నది కావున త్వరగా రమ్మని ఒక సందేశాన్ని పంపారు. హజ్రత్ అబూబకర్ రజి జనాజ మరియు సమాధి కార్యక్రమాల ఏర్పాట్లను చూపుతూ బయటికి రావడానికి సముఖతను చూపలేదు. అందుకు హజ్రత్ ఉమర్ రజి మరల చాలా ముఖ్యమైన పని ఉన్నదని, అది కూడ మీ సమక్షంలోనే పూర్తి కావలసిందని సందేశాన్ని పంపారు.

అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి బయటికి వచ్చారు. ఆపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జనాజ మరియు సమాధి కార్యక్రమాల కంటే అంత ముఖ్యమైన పని ఏమున్నదని నీవు నన్ను పిలుస్తున్నావు? అని హజ్రత్ ఉమర్ రజిను అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి మీకు ఈ విషయం తెలుసా? అన్సార్‌లు సఖీఫా బనూ సఅదాలో ఏకమయ్యారు. అంతేగాకా హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజిను ఖలీఫాగా ఎన్నుకోవాలని చూస్తున్నారు. వారిలో ఒక వ్యక్తి అన్సార్‌లలో ఒకరు అమీర్ గా ఉంటారు, ఖురైష్‌లలో నుండి ఒకరు అమీర్‌గా ఉంటారని కూడ సలహా ఇచ్చాడు అని సమాధానం ఇచ్చారు. ఈ విషయం వినగానే హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఉమర్ మరియు హజ్రత్ అబూబ ఉబైదహ్ రజిలతో కలసి సఖీఫా బనూ సాఅద వద్దకు చేరుకున్నారు. అక్కడ ఇంకా చర్చ కొనసాగుతూనే ఉన్నది. హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ అబూ ఉబైదహ్ రజి లు కూడ వారి మధ్యలోనే కూర్చున్నారు.

(హజ్రత్ సయ్యదినా అబూబకర్ సిద్ధీఖ్ రజి, ముహమ్మద్ హుస్సైన్ హైకల్, పుట 86-87, షిర్కత్ ప్రింటింగ్ ప్రెస్ లాహోర్)(సయ్యదినా సిద్దీఖే అక్బర్ రజి అల్ హాజ్ హకీం గులాం నబీ పుట 72-73, ప్రచురణ అద్బియాత్ లాహోర్)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు: మేము అన్సార్‌ల వద్దకు వెళ్ళాము. మేము వారి సమీపంనకు చేరుకోగా వారిలో నుండి ఇద్దరు సత్పురుషులు ఉవైమ్ బిన్ సాఅద మరియు మఅన్ బిన్ అదీల ను కలుసుకున్నాము. వారు ఇరువురు కూడ అన్సార్‌ల సంకల్పాలను గూర్చి తెలియజేశారు. ఆపై మీరు ఎక్కడికి వెళ్ళుచున్నారు? అని ప్రశ్నించగా, మేము మా అన్సార్ సోదరుల వద్దకే వెళ్ళుచున్నాము అని సమాధానం ఇచ్చారు. ఆపై వారు ఇరువురు మీరు వారి వద్దకు వెళ్ళ వలసిన అవసరం లేదు. మీ వ్యవహారాన్ని మీరే చూసుకోండి అని అన్నారు. మరల ఉమర్ రజి ఇలా తెలిపారు: అందుకు మేము అల్లాహ్ ప్రమాణం! మేము తప్పకుండా వారి వద్దకు వెళ్ళుతాము అని అన్నాము.

(సహి బుఖారి, కితాబుల్ హుదూద్, బాబ్ రజముల్ హబ్‌లి మిన్ జినా ... హదీస్ 6830)(సహి బుఖారి, కితాబుల్ మఘాజి హదీస్ 4021)

మొత్తానికి వారు వెళ్ళారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు: మేము అన్సార్‌ల వద్దకు చేరుకున్నాము. నేను అన్సార్‌ల ముందు ప్రసంగించడానికి మనస్సులో ఒక శీర్షికను సిద్ధము చేసుకున్నాను. అలా మేము వారి వద్దకు చేరుకోని, వారితో సంభాషించుటకు నేను ముందుకు వెళ్ళుచుండగా హజ్రత్ అబూబకర్ రజి నాతో అగుము. ముందుగా నేను మాట్లాడుతాను, ఆ తరువాత నీకు ఇష్టము వచ్చినట్లుగా మాట్లాడుకొనుము అని కూడఅన్నారు. మరల హజ్రత్ అబూబకర్ రజి ప్రసంగించడం ప్రారంభించారు. నేను మాట్లాడాలి అని అనుకున్న విషయాలను హజ్రత్ అబూబకర్ రజి ప్రస్తావించారు. ఒక విధముగా చూసినచో నాకన్న గొప్పగా ప్రసంగించారు.

(తారీఖే తిబ్రీ, సంపుటి 2, పుట 242, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1987)

హజ్రత్ అబూబకర్ రజి చేసిన ప్రసంగం యొక్క సారాంశంను ఇక్కడ ప్రస్తావించెదను. అబ్దుల్లాహ్ బిన్ అబ్దుర్రహ్మాన్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అబూబకర్ రజి ప్రసంగించారు. ముందుగా అల్లాహ్‌ను స్తుతించిన తరువాత ఇలా అన్నారు. నిశ్చయముగా అల్లాహ్ తన ప్రాణుల వైపు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఒక ప్రవక్తగా, తమ సమాజానికి నాయకులుగా పంపాడు. ఫలితముగా వారు అల్లాహ్ అల్లాహ్‌ను ఆరాధిస్తూ అతని ఏకేశ్వరత్వంను స్థిరపర్చుదురు. వాస్తవానికి వారు అంతకు పూర్వం అల్లాహ్‌ను గాకుండా అనేక విగ్రహాలను పూజించేవారు. అంతేగాకా ఈ విగ్రహాలు అల్లాహ్ వద్ద వారిని గూర్చి సిఫారిస్సు చేస్తాయని, లాభాన్ని చేకూర్చుతాయని కూడ పలికేవారు. వాస్తవానికి అవి రాళ్ళ నుండి విగ్రహాలుగా చెక్కబడ్డాయి. కొన్ని కర్రలతో చేయబడ్డాయి. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి ఈ సూక్తిని చదివి వినిపించారు. వ యఅబుదూన మిన్ దూనిల్లాహి మాలా యజుర్రుహుం వలలా యన్ఫ ఉహుం వయఖూలూన హాఉలాఇ షుఫ ఆఉనా ఇందల్లాహి (యూనుస్:19) పైగా వారు అల్లాహ్ ను గాకుండా వారికి ఎలాంటి లాభాన్ని గాని, నష్టాన్ని గాని చేకూర్చని వాటిని పూజించేవారు. అంతేగాకుండా ఇవన్నియు అల్లాహ్ సన్నిధిలో తమను గూర్చి సిఫారిస్సు చేస్తాయని పలికేవారు. మా నఅబుదు హుం ఇల్లా లియుఖర్రిబూనా ఇలల్లాహి జుల్ఫా (జుమర్:4) అవి మమ్ములను అల్లాహ్ సన్నిధికి సామీప్యులను చేస్తూ, అతని సాన్నిహిత్యపు ఉన్నత స్థాయికి చేర్చుతాయనే ఉద్దేశంతోనే మేము వాటిని ఆరాధించే వారము అని పలికేవారు. తమ తాతా ముత్తాతల ధర్మమును వీడడానికి అరబ్‌లకు ప్రాణాలు పోయేవి. హజ్రత్ అబూబకర్ రజి ఈ సూక్తిని చదివి ఇలా అన్నారు: తమ తాతా ముత్తాతల ధర్మమును వీడడానికి అరబ్‌లకు ప్రాణాలు పోయేవి. కావున అల్లాహ్ తాలా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం జాతిలో నుండి ప్రారంభ ముహాజిర్లను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను బలపర్చుటకు , హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించుటకు, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బాధలను పంచుకోవడం కోసం, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా తమ జాతి నుండి ఎదురయ్యే కఠినాతి కఠినమైన బాధలు, వ్యతిరేకతలను ధీటుగా ఎదుర్కొనుటకు ప్రత్యేకించాడు. హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు: వాస్తవానికి ప్రజలందరు వారిని వ్యతిరేకించసాగారు. వారిపై దౌర్జన్యం చేయసాగారు, సంఖ్యా పరంగా వీరు తక్కువగా ఉన్నప్పటికి ప్రజలందరి దౌర్జన్యాలు, తమ జాతి వ్యతిరేకతలు ఏకమైనా కూడ వారు ఎన్నడు భయాందోళనలకు గురి కాలేదు. పైగా వారే ఈ భూమండలంపై అందరి కంటే ముందుగా అల్లాహ్‌ను ఆరాధించారు. మరియు అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించారు. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మిత్రులు, వంశస్థులు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ప్రజలలో ఈ బాధ్యతలకు వారే ఎక్కువ అర్హులు. ఈ వ్యవహారంలో దుష్టులు తప్ప మరెవరు కూడ వారితో పోరాడరు. ఓ అన్సార్ ప్రజలారా! ధర్మంలో వైభవాన్ని, ఇస్లాంలో అగ్రస్థానాన్ని సాధించుకున్న మిమ్ములను ఎవరు కూడ తక్కువచేసి చూడరు. అల్లాహ్ ధర్మము మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సహాయకులుగా నిలిచినందున మీ పట్ల అల్లాహ్ సంతృప్తిని చెందాదు. అందుకే అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థావనంను మీ వద్దకు చేర్చాడు. హుజూర్ (స) అధిక సతీమణులు, అధిక అనుచరులు మీ మధ్యలోనే ఉన్నారు. మాదృష్టిలో మొదటి ప్రస్థానీకుల తరువాత మీ కంటే గొప్ప స్థాయి మరెవరికి కూడ లేదు.

అమీర్‌లు మాలో నుండి ఎన్నుకోబడుతారు, మంత్రులు మీలో నుండి ఎన్నుకోబడుతారు. ప్రతి ముఖ్యవిషయంలో మీ సలహా తప్పకుండా తీసుకోవడం జరుగుతుంది. మీమ్ములను సంప్రదించకుండా ముఖ్య విషయాలలో ఎలాంటి నిర్ణయము తీసుకోబడదు.

(తారీకే తిబ్రిచ సంపుటి 2, పుట 242-243, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1987)

హజ్రత్ అబూబకర్ రజి సఖీఫా బనూ సాఇదలో చేసిన ఉపన్యాసంను గూర్చి సీరత్ హల్బియాలో ఈ విధముగా గలదు. వారు రజి ఇలా ఉపన్యసించారు. అమ్మా బాఅదు! ఒక ఖిలాఫత్ విషయానికి వచ్చినచో అరబ్ ప్రజలు దానిని ఖురైష్ వంశీయులలో కాకుండా మరే వంశీయులలో అంగీకరించుటకు సిద్ధముగా ఉండరు. ఖురైష్‌లు వారి వంశం, ప్రతిష్ట మరియు మక్కా ప్రాంతం వలన అందరి కంటే గొప్పవారు, ఉన్నతులు. వంశపారంపర్యతను చూసుకున్నచో మేము అరబ్ తెగలన్నింటితో అనుబంధించబడ్డాము. ఎందుకనగా ఖురైష్ తెగతో బాంధుత్వ సంబంధం లేని తేగయే అరబ్‌లో లేదు. ముహాజిర్లమైన మేము అందరి కంటే ముందుగా ఇస్లాంను స్వీకరించాము. మాలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రక్త సంబంధీకులు, బంధువు మిత్రులు, వంశీయులు ఉన్నారు. మేము ప్రవక్తగారి కుటుంబానికి చెందిన వారము, ఖిలాఫత్ అర్హత గలవారము.

(సీరత్ హల్బియా, సంపుటి 3, పుట 504-505, బాబ్ మా యజ్‌కురూ ఫిహి ముద్దతు మర్జ్, వమా వఖఅ ఫిహి, వఫాతహు సల్లల్లాహు అలైహి వసల్లం , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

ఈ సంఘటనలను గూర్చియే ప్రస్తావించుతూ ఇమాం అహ్మద్ బిన్ హంబల్ తమ ముస్నద్‌లో హజ్రత్ అబూబకర్ రజి గారి వ్యక్తిత్వంను గూర్చి ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత అక్కడికి చేరుకొని ముసల్మానులలో ఉపన్యసించి హుజూర్ (స) మృతి చెందారు ప్రకటించారు. ఆ తరువాత ఇలా అన్నారు: కథకుడు ఇలా పేర్కొన్నాడు. ఆ తరువాత (ఉపన్యసించిన తరువాత, మృతిని ప్రకటించిన తరువా) హజ్రత్

అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హులు వేగంగా సఖీఫా బనూ సాఇదా వైపు వెళ్ళారు. అలా వారి వద్దకు చేరుకొని హజ్రత్ అబూబకర్ రజి సంభాషణ పరంపరను కొనసాగించారు. వారు రజి ముందుగా ఖుర్ఆన్ లో అన్సార్‌లను గూర్చి పేర్కొనబడిన విశిష్టతలన్నింటిని మరియు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్‌ల ప్రాధాన్యతను గూర్చి ప్రస్తావించిన విషయాలన్నింటిని గుర్తుచేశారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి ఇలా ఉపన్యసించారు. ఒకవేళ ప్రజలు ఒక లోయ మార్గంలో నడుస్తున్న సమయంలో అన్సార్ మరొక లోయ మార్గంలో నడుస్తున్నచో నేను అన్సార్‌ల మార్గంలోనే నడుస్తాను అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన మాట మీకు గుర్తుందని భావిస్తున్నాను.

ఆ తరువాత హజ్రత్ సఅద్ రజిను ఉద్దేశిస్తూ ఇలా హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు: ఓ సఅద్! ఖిలాఫత్‌కు అర్హులు ఖురైషులు అని, ప్రజలలో సత్కార్యములు ఆచరించువారు ఖురైష్‌లలో సత్కార్యములను ఆచరించువారిని అనుసరిస్తారని, దుర్మార్గులు ఖురైష్‌లలోని దుర్మార్గులను అనుసరించెదరని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన సందర్భములో నీవు కూడ అక్కడే కూర్చొని ఉన్నావు. ఆ విషయం కూడ నీకు తెలుసు అనుకుంటాను. అప్పుడు హజ్రత్ సఅద్ రజి మీరు రజి సత్యాన్ని పలికారు, మేము మంత్రులము, మీరు అమీర్‌లు అని అంగీకరించారు.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, ముస్నద్ అబూబకర్ రజి హదీస్ 18, సంపుటి 1, పుట 158-159, దారుల్ హదీస్ ఖాహిర్ 1994)

ఈ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్.

ప్రపంచంలో నేడు నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా దుఆల వైపు నేను శ్రద్ధ చూపాలను కుంటున్నాను. ఇవి చాలా భయంకరంగా మారిపోయాయి. ఇంకా మారవచ్చును, తీవ్రతకు చేరవచ్చును. కేవలం ఒక్క దేశమే గాకుండా అనేక దేశాలు ఇందులో పాల్గొనవచ్చును. ఒకవేళ ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగినచో దీని దుష్ప్రభావాలను రాబోయే తరాలు కూడ అనుభవించవలసి వస్తుంది. దేవున్ని గుర్తించు భాగ్యమును దేవుడే వీరికి కల్గించుగాకా!. వీరు తమ ప్రాపంచిక ఆకాంక్షల సంతృప్తి కొరకు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా చూడుగాకా!.

ఏది ఏమైనప్పటికి మనం దుఆలే చేయగలము. నచ్చజెప్పగలము, నచ్చ జెప్పుతున్నాము. చాలా కాలం నుండి మనం ఈ పనిని చేస్తూనే వస్తున్నాము. కాని ఈ రోజులలో ప్రత్యేకించి అహ్మదీయులు అధికముగా దుఆలు చేయవలెను. ఎవరు ఊహించనంత భయానకమైన వినాశనం సంభవించును. కావున అల్లాహ్ తాలా ఈ యుద్ధ భయాందోళనలనుండి, వినాశనకారకాల నుండి మానవజాతిని కాపాడు గాకా!.

జుమా నమాజ్ తరువాత ఒక పరోక్ష జనాజ నమాజ్ ను చదువించుతాను. జనాజ గౌ॥ ఖుషి ముహమ్మద్ షాకిర్ మురబ్బి సిల్‌సిలా గారిది. కొన్ని రోజుల క్రితం 69 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు. వారి వంశంలో అహ్మదియ్యత్ వారి తాతా గారు హజ్రత్ మౌల్వీ కరీం బక్ష్ రజియల్లాహ్ అన్హు గారి ద్వారా వచ్చింది. హజ్రత్ మౌల్వీ కరీం బక్ష్ రజి గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. వీరు రజి గారు తావూన్ సంకేతాన్ని చూసి అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. అదే విధముగా హజ్రత్ మౌల్వీ కరీం బక్ష్ గారి శ్రీమతి ఫజల్ బీబీ గారి సోదరుడు హజ్రత్ హాజి ముహమ్మద్ అబ్దుల్లాహ్ రజి గారు కూడ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేతిపై బైఅత్ చేయు భాగ్యంను పొందారు. హజ్రత్ హాజి ముహమ్మద్ అబ్దుల్లాహ్ రజి గారి పేరు తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 7లో పొందుపర్చిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుల పేర్లలో 23 సంఖ్యలో గలదు.

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

(జమీమా తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 7, పుట 11)

మొత్తానికి ఖుషి ముహమ్మద్ షాకిర్ గారి ప్రస్తావనను చూసినచో వీరు 1969లో 10వ తరగతి ఉత్తీర్ణులైనారు. ఆ తరువాత జీవితాన్ని అంకితం చేశారు. జామిఅ అహ్మదియ్యలో చేరినారు. 1977లో జామిఅ నుండి షాహిద్ డిగ్రి ఉత్తీర్ణులైనారు. 1978లో అరబి ఫాజిల్ పరీక్ష ఉత్తీర్ణులైనారు. ఆ తరువాత నుండి జమాఅత్‌కు సేవలందిస్తున్నారు. అదే విధముగా వారు 1987లో ఎం.ఏ ఇస్లామీయాత్‌లో డిగ్రి పొందారు. పాకిస్తాన్‌లోని అనేక ప్రాంతాలలోనే గాకుండా గని కనాకరిలో ముబల్లిఘ్ సిల్‌సిలాగా కూడ సేవలందించారు. అక్కడ వారు ఫ్రెంచ్ భాషలో కూడ డిప్లమా పొందారు. అల్లాహ్ తాలా వారికి 6గురు కుమారులను అనుగ్రహించాడు. వారి కుమారుడు ఒకరు నాసిరుల్ ఇస్లాం గారు మురబ్బి సిల్‌సిలాగా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం వీరు రబ్వాలో నియమితులైనారు.

1977 నుండి 91 వరకు పాకిస్తాన్‌లోని అనేక ప్రాంతాలలో వారికి సేవ చేయు భాగ్యం లభించినది. 1991 నుండి 2007 వరకు సెరలేవన్ మరియు ఘని కనాకరిలో సేవలందించు భాగ్యము లభించినది. అక్కడ నుండి తిరిగి వచ్చి 2008లో అంజుమన్ కార్యాలయాలలో అనేక శాఖలలో సేవలందించు భాగ్యమును పొందారు. ఎడిష్నల్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ ప్రాంతీయ, నజారత్ ఉమూరే ఆమాగా కూడ సేవలందించారు. వీరు ఆఫ్రికాలో ఉన్నప్పుడు వీరి ద్వార ఎంతో మంది సహృదయులకు అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యము లభించినది. ఎన్నో జమాఅత్‌లను ఏర్పర్చినారు. ఎంతో నిస్వార్థ జీవి, ప్రేమాభిమానాలు గల ముబల్లిఘ్. వారికి ప్రచార మైదానంలో ఎన్నో విశ్వాస భరిత ఘట్టాలు సంభవించాయి. అల్లాహ్ తాలా వారికి ఏ విధముగా సహకరిస్తుండేవాడు అనే అనేక కథనాలను అనేక మంది వినిపిస్తుండేవారు.

వారి శ్రీమతి ఇలా వ్రాసారు: వారు ఎన్నడు కూడ ఒక్క నమాజ్‌ను వదిలి వేయలేదని, ఎన్నడు కూడ తహాజ్జుద్ వీడలేదని నేను నా జీవితం మొత్తాన్ని సాక్షంగా ఇవ్వగలను. జమాఅత్ పర్యటనల నుండి తిరిగి వచ్చేవారు. అలసిపోయినా కూడ తప్పకుండా ముందుగా నమాజ్ చదివేవారు. సామూహికముగా చదువుటకు ప్రయత్నించేవారు. తీవ్ర అనారోగ్యంలో కూడ నడవడానికి వీలులేకున్నా కూడ సామూహిక నమాజ్‌ల కోసం వెళ్ళేవారు. అనేక విశిష్టతలు గలవారు. దేవుని హక్కులను, దేవుని దాసుల హక్కులను చెల్లించుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండేవారు. ధార్మికతయొక్క అతి సూక్ష్మ మార్గాలను అనుసరించేవారు. ఖిలాఫత్ పట్ల చాలా ప్రేమాభిమానాలు ఉండేవి. విధేయతను ప్రదర్శించువారు, వినయంతో నడుచుకునేవారు, మురబ్బిలు మరియు జమాఅత్ పదవి దారులను గౌరవించేవారు. పిల్లల పట్ల కరుణను చూపేవారు. దాన ధర్మాలు చేసేవారు. పేదలను, బంధువు మిత్రులను గౌరవించేవారు. ప్రత్యేకముగా ప్రచారం చేసేవారు. అనారోగ్యంతో ఉన్న కాలంలో ఒకసారి వారు 3 రోజులు రాత్రింభవళ్ళు తీవ్ర అనారోగ్యమునకు గురి కావడం వలన ఎమర్జెన్సిలో చేర్పించారు. ఆసుపత్రి నుండి తిరిగి వచ్చిన తరువాత కూడ ఇంట్లో ఎన్నడు తహాజ్జుద్ నమాజ్ వీడలేదు. ఒకరోజు ఆసుపత్రి నుండి వచ్చి ఫజర్ నమాజ్ చేసుకున్నారు. సిద్దమై కార్యాలయానికి చేరుకున్నారు. వారిని నిలువరించినచో నేను జీవితంను అంకితం చేశాను . కావున నన్ను నా పని నుండి అడ్డుకోకండి అని అనేవారు.

వారి కుమారుడు నాసిరుల్ ఇస్లాం మురబ్బి సిల్‌సిలా ఇలా వ్రాసారు: మాకు తెలివి తేటలు వచ్చిన నాటి నుండి తండ్రి గారు తహాజ్జుద్ చదవడాన్నే మేము చూశాము. విధయతలో ఉన్నత ప్రామాణికాన్ని ప్రదర్శించేవారు. జమాఅత్ పదవి దారులు పిన్నవారైన, పెద్దవారైన వారిని అనుసరించేవారు. ప్రతి రోజు సద్ఖా ఇచ్చేవారు. దాన ధర్మాలు చేయడం వారి దినచర్యగా మారిపోయింది. ఏ రోజు పని ఆరోజు చేసేవారు. ఎంతో కలవిడిగా ఉండేవారు. ఎంతో ఇష్టముగా ప్రచారం చేసేవారు.

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చొవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

మరల ఇలా తెలిపారు. మా తండ్రి గారు నమాజ్‌కు వెళ్ళినప్పుడు గాని, తిరిగి వస్తున్నప్పుడు గాని, ఉదయం వేళ కాలినడకకు వెళ్ళినప్పుడు గాని, ప్రయాణంలో గాని, ఆఫ్రీకాలో ఉన్నప్పుడు హెూటల్‌లో కూర్చొని అక్కడ భోజనం చేస్తూ లేదా భోజనం కోసం ఎదురుచూస్తున్న సమయంలో గాని, వేటింగ్ రూంలో కూర్చున్నప్పుడు గాని అక్కడ కలిసిన పోలీస్ లేదా మిలిటరి లేదా మరెవరైనా కూడ వారికి ప్రచారం చేస్తుండేవారు. ఏ సందర్భమును కూడ వారు వదులుకునేవారు కాదు. ఎక్కడ ఎవరు కనిపించిన కూడ అతనికి ప్రచారం చేయకుండా మా తండ్రి అతనిని వదిలి పెట్టరు అని మేము ఆలోచించేవారము.

మరల వారి మరొ కుమారుడు ఇలా వ్రాసారు: మా తండ్రి గారు మాకు ఇలా తెలిపారు. ఆఫ్రీకాలో ప్రాచారం చేస్తున్న సమయంలో ఎన్నో సమస్యలు ఎదురయ్యేవి. చాలా దుఆలు చేసేవారు. తహజ్జుద్ చదువేవారు. సజ్దాలో ఉండగా వారికి ఒక మాట వినిపించింది. " నా జీవితంలో అపజయమంటూ లేదు" ఆ తరువాత రోజు నుండి ప్రచారం కోసం విధించబడిన ఆటంకాలన్నియు దూరం చేయబడ్డాయి. మొత్తానికి వారిని గూర్చి చాలా మంది చాలా విషయాలు వ్రాసారు. అందరు వారు కలవిడిగా ఉండేవారని, వినమ్రతను చూపేవారని, ఖిలాఫత్ పట్ల పటిష్ట విశ్వాసం ఉండేదని, అల్లాహ్ తాలాపై పూర్తి నమ్మకం ఉండేదని వ్రాసారు. అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!, వారిని మన్నించుగాకా! వారి స్థాయిని పెంచును గాకా!, వారి సంతానికి వారి సత్కార్యములను ఆచరించు భాగ్యమును కల్పించుగాకా!. ఆమీన్.

---

ఒక దాసుని సార్వజనిక లాభముకై ప్రత్యేకించి ఇస్లాం సందేశమును ప్రకటించుటకు, హజ్రత్ ఖైరుల్ అనామ్ కాంతిని వ్యాపింప జేయుటకు, ముస్లింల సహాయార్థము, వారిఅంతర్గతమును శుభ్రపరచు ఉద్దేశము తో ప్రపంచమునకు పంపెను. ఇస్లాం రక్షకుడైన అల్లాహ్ నేను శాశ్వతముగా ఖురాన్ బోధను రక్షింతునని, దానిని కాంతిహీనముగా, ప్రకాశము లేనిదిగా మారనివ్వనని వాగ్దానము చేసిన, ఆ అల్లాహ్ ఈ అంధాకారము నుంచి, ఈ అంతర్గత, బాహ్య ఉపద్రవములు, పీడనములను చూచి కూడ మౌనము వహించి తమ పవిత్ర సందేశము లో చేసిన వాగ్దానమును మైమరిచి యుండినచో ఆశ్చర్యపడవలసియుండెను. ఈ పవిత్ర ప్రవక్త స్పష్టమైన ఈ భవిష్యవాణి "ప్రతి శతాబ్దపు అంతములో ఈ ధర్మమును పునరుద్ధరించుటకు అల్లాహ్ ఒక దాసున్ని పుట్టించును" పూర్తి కానిచో ఆశ్చర్య పడవలసియుండె నని మరోసారి ప్రకటింతును.

కనుక ఆశ్చర్యపడే బదులు వేల కృతజ్ఞతలు తెలుపుచు విశ్వాసము, నమ్మకమును పెంచుకోవలసిన సమయమిది. ఎందుకనగా అల్లాహ్ తమ దయానుగ్రహముతో తమ వాగ్దానమును పూర్తి చేసెను. తమ ప్రవక్త భవిష్యవాణి పూర్తి కావటంలో ఒక నిమిషపు వ్యత్యాసము కూడ రానివ్వలేదు. కేవలము భవిష్యవాణిని పూర్తి చేసి చూపించుటయే గాక భవిష్యత్తులో వేల భవిష్యవాణులు, మహాత్యముల ద్వారములు తెరచివేసెను. మీరు విశ్వాసులే అయినచో కృతజ్ఞతలు తెలుపుము. కృతజ్ఞతా సాష్టాంగముతో నరించుము. ఎందుకనగా ఆ కాలము కొరకు నిరీక్షించుచు మీ పూర్వీకులు, తాతముత్తాతలు దివంగతులైరి. అసంఖ్యాక ఆత్మలు ఆకోరికలోనే పయనమైనవి. ఆ సమయము మీరు పొందిరి, మరిప్పుడు దానిని ఆచరించుట, చేయక పోవుట, దాని నుండి లాభము పొందుట, పొందకపోవుట మీ చేతులలో నున్నదని. దీనిని నేను పదే పదే ప్రకటింతును, దీనిని వెలువరించుటకు నేను వెనుకాడను. అదేమనగా సమయానుకూలంగా మానవుల సంస్కరణ కొరకు ధర్మమును హృదయాలలో పునరుద్ధరించుటకు పంపబడినవాడను నేనే.

అల్లాహ్ దాసుడు కలీముల్లాహ్ తరువాత పంపబడిన వ్యక్తి వలె నేనే పంపబడితిని. అతని ఆత్మ హీరోడీస్ ప్రభుత్వ కాలము నందు చాలా కష్టములకు గురై ఆకాశము వైపు లేపబడెను. వాస్తవమునకు అందరికంటే మొదటి వాడు, సందేశహరుల నాయకుడు ఇతర క్రూరులను సంహారించుటకు వచ్చెను. అతనిని గూర్చి ఇట్లనబడెను. **ఇన్నా అర్సల్నా ఇలైకుం రసూలన్ షాహిదన్ అలైకుమ్ కమా అర్సల్నా ఇలా ఫిర్ఔన రసూలా** (ముజమ్మిల్:16). కనుక తన కార్యములలో మొదటి కలీం పోలికలు గలవాడై అతని కంటే గొప్ప అంతస్తు కలిగియుండెను అతనితో కూడ ఒక మసీహ్ పోలికలు గల వాని వాగ్దానమివ్వబడెను. (ఫతహ్ ఇస్లాం)

**జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌లో**

**ప్రవేశ ప్రకటన 2022**

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1906లో "ధార్మిక శాఖ"ను ప్రారంభించిరి. అనంతరం అది జామిఅ అహ్మదియ్య (ధార్మిక కళాశాల)గా మారెను. ధార్మిక పండితులను, ముబల్లిఘీన్లను సిద్ధము చేయుట దీని ఉద్దేశము. గత 116 సం॥ల నుండి ఈ జామిఅ నుండి వందలాది పండితులు, ముబల్లిఘీన్లు విద్యాభ్యాసం చేసి దేశ, విదేశాలలో ప్రచార బాధ్యతలు అందించిరి. నేటికి కూడ అందించుచున్నారు. అల్‌హందులిల్లాహ్. ఇన్షాఅల్లాహ్ ఈ పరంపర సదా కొనసాగును. ఈ పరంపరను కొనసాగించుటకు ప్రతి సం॥ జామిఅ అహ్మదియ్యలో విద్యార్థులకు ప్రవేశం కల్పించబడును. కనుక ప్రవేశము కొరకు ఉత్తరము వ్రాసి ప్రవేశ పరీక్ష Model Papers & Pattern తెప్పించుకోగలరు. తమ ప్రాంత ముబల్లిఘ్/మువల్లిమ్ గారితో పాఠ్యాంశము ప్రకారము మంచిగా సిద్ధము కాగలరు. ప్రవేశ నిబంధనలు ఇట్లు గలవు.

**(1)** ఔత్సాహికుడు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణుడగుట అనివార్యము. 10వ తరగతిలో కనీసం 50% మార్కులు పొందిన విద్యార్థులకే ప్రవేశము లభించును.

**(2)** ప్రవేశ పత్రమును జాగ్రత్తగా పూరించి 15 జూలై 2022 వరకు ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌కు రిజిస్ట్రి ద్వారా పోస్టు చేయవలెను. జామిఅ అహ్మదియ్య కార్యాలయము ప్రవేశ పత్రమును నిశితంగా పరిశీలించి ఔత్సాహిక విద్యార్థునికి వ్రాతపూర్వకముగా లేదా ఫోన్ ద్వారా సమాచారమందించును. సమాచారము అందిన యెడల 1 ఆగస్టు 2022 వరకు ఖాదియాన్ చేరవలెను.

**(3)** 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి వయసు 17 సం॥లు, ఇంటర్మిడియేట్ ఉత్తీర్ణులైన వారికి 19 సం॥లు మించరాదు. వయసు విషయములో పవిత్ర ఖుర్‌ఆన్ (హుఫ్ఫాజ్) కంఠస్తులకు మినహాయింపు ఇవ్వబడును.

**(4)** ప్రవేశ ఓత్సాహికులకు 3 ఆగస్టు 2022 తేదీన ఉ॥ 9 గం॥లకు జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌లో వ్రాత పరీక్ష నిర్వహించబడును. ఇందులో పవిత్ర ఖుర్‌ఆన్, హదీస్, ఇస్లాం, అహ్మదియ్యత్, ధార్మిక విషయములు, అరబ్బి, ఉర్దు, గణిత శాస్త్రము, అంగ్లము, జనరల్ నాలెడ్జ్ మొ॥ గురించి సంక్షిప్త ప్రశ్నలు ఇవ్వబడును. వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్‌వ్యూ నిర్వహించబడును. అందులో పవిత్ర ఖుర్‌ఆన్ నాజిరహ్, ఉర్దు పుస్తకము, ఆంగ్ల పత్రిక చదివించబడి వినబడును. ఇంకా ధార్మిక విషయములు, జనరల్ నాలెడ్జ్, విద్యార్థుని ఆసక్తి తెలుసుకొనుటకు ప్రశ్నలు అడుగబడును.

**(5)** ఇంటర్‌వ్యూలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నూర్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించబడును. వైద్య పరీక్షలో సంతృప్తికర నివేదిక వచ్చిన ఔత్సాహికులకు జామిఅలో అహ్మదియ్యలో షరతులతో కూడిన ప్రవేశము కల్పించబడును. అనంతరం ఎప్పుడైనా విద్యార్థి జామిఅ అహ్మదియ్య విద్యాభ్యాస సమయములో అనాసక్తి, నిర్లక్ష్యము లేదా జామిఅ అహ్మదియ్య, హాస్టల్ నిబంధనలకు విరుద్ధముగా వ్యవహరించినచో అతన్ని జామిఅ నుండి తొలగించబడును.

**(6)** గౌ॥ అమీర్లు, అధ్యక్షులు, ముబల్లిఘీన్లు, మఅల్లిమీన్ గార్లతో మనవి చేయునది ఏమనగా మంచి, నిపుణులైన విద్యావంతులు, ముబల్లిఘీన్లను సిద్ధము చేయుటకు చురుకైన, ప్రతిభ గల, ధార్మిక సేవ చేయు ఉత్సాహము, సత్కార్య స్వభావము గల విద్యార్థులను ఎంపిక చేసి ప్రవేశ పాఠ్యాంశము ప్రకారము మంచిగా చదివించి నిర్ణీత తేదీన ఖాదియాన్‌కు పంపగలరు. జమాకుముల్లాహు తాలా అహ్‌సనల్ జజా.

**సంప్రదింపులకు ఫోన్ నంబర్లు:**

01872-500102, 09646934736, 09463324783

**సూచన:** ప్రవేశ పత్రములో ఔత్సాహిక విద్యార్థి తన టెలిఫోన్ నం. లేదా మొబైల్ ఫోన్ తప్పక వ్రాయవలెను. ఇటులనే తమ జమాఅత్ అధ్యక్షుల వారి టెలిపోన్ నం., మొబైల్ నం. కూడ వ్రాయవలెను.

(ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్)

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గే ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

(12వ పేజి తరువాత ) అలా వేదుకోవడం వలన నమాజ్‌కు ఎలాంటి భంగం కలుగదు. నేటి రోజులలో ప్రజలు నమాజ్ ఆంతర్యాన్నే మార్చివేశారు. వారు నమాజ్ సల్పడం కాదు, కేవలం లేవడం కూర్చొవడం వంటివే చేస్తున్నారు. వారు నమాజ్‌ను కోడి గనుక ముక్కును నేలకు పొడిచినట్లుగా త్వరత్వరగా సల్పుతుంటారు. ఆ తరువాత కూర్చొని దుఆలు చేస్తుంటారు. నమాజ్ యొక్క ఆధారం, సారంశం దుఆయే. నమాజ్ ముగించుకొని దుఆలు చేయడం వలన దుఆ యొక్క నిజమైన సార్థకత ఎలా లభించగలదు?.

హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఇలాంటి నమాజ్‌లు మరియు పవిత్ర ఖుర్ఆన్ పట్ల పరిశీలన దృక్పథం మనకు నిజమైన పర్వదినమును, శాశ్వతమైన పండుగను అందిస్తాయి. మనం ఈ రమజాన్ మాసంలో ఇలాంటి పర్వదినమును పొందాలని సంకల్పించుకున్నామా?. ఒకవేళ సంకల్పించుకున్నచో ఈ రోజైన మనం మన నమాజ్‌లను భక్తి శ్రద్ధలతో సల్పుతామని, ఖుర్ఆన్ ను శ్రద్ధతో పఠిస్తామని, అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తామని, తమ పండుగ సంతోషాలను శాశ్వతమైనవిగా మల్చుకుంటామని సంకల్పించుకోవాలి. అందుకు ఇదొక్కటే విధానం.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖుర్ఆన్ కరీం ప్రాధాన్యతను తెల్పుచూ ఇలా పేర్కొన్నారు: నేను ఖుర్ఆన్ అనే పదాన్ని పరిశీలించి చూశాను. ఈ శుభప్రదమైన పదంలో ఒక గొప్ప భవిష్యవాణి గలదనే రహస్యం నాపై తెరువబడింది. అదేమనగా ఈ ఖుర్ఆన్‌యే అనగా పఠించుటకు అర్హత గలదని, ఒకానొక కాలంలో దీనికి తోడుగా ఇతర గ్రంథాలను చేర్చినా కూడ అన్నింటి కంటే ఎక్కువగా పఠించదగు అర్హత గల గ్రంథం ఈ ఖుర్ఆన్‌యే అని తెలిసింది. ఇతర పుస్తకాలను రాత్రింభవళు అధ్యాయనం చేస్తూ ఖుర్ఆన్ పట్ల ప్రేమాభిమానంను చూపని వ్యక్తి అవిశ్వాసుడగును. మన జమాఅత్ సభ్యులు ఖుర్ఆన్ కరీం పారాయణంనకు, అర్థాన్ని గ్రహించుటకు మనస్ఫూర్తిగా ప్రయత్నించవలెను. నేడు పవిత్ర ఖుర్ఆన్ అనే ఆయుధాన్ని చేత పట్టుకొనుము. దీని ద్వారనే మీకు విజయం లభిస్తుంది. దాని తేజస్సు ముందు ఏ అంధాకారం కూడ నిలువలేదు.

అదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకానొక సందర్భములో ఈ విధముగా తెలిపారు: ఖుర్ఆన్ యొక్క ఏ చిన్న భాగం కూడ గుర్తులేని వ్యక్తి పాడుబడిన ఇంటితో సమానం. మరల ఇలా తెలిపారు: ఖుర్ఆన్ ను త్వరత్వరగా గాకుండా అర్థం చేసుకుంటూ చదవండి.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: ఈ రమజాన్ మాసంలో ఖుర్ఆన్ కరీంను పఠించాలనే ఉత్సాహం కల్గి ఉంటుంది. కొందరు కొన్ని సూరాలను కూడ గుర్తు చేసి ఉంటారు. కావున వారు ఆయా సూరాలను గుర్తుంచుకోవాలి, వాటిని పదే పదే చదువుతూ ఉండాలి తద్వారా శాశ్వతముగా గుర్తుండిపోతాయి. అదే విధముగా ఖుర్ఆన్ బోధనలను కూడ శ్రద్ధతో గ్రహించడానికి ప్రయత్నించండి. అందులో పేర్కొనబడిన ఆదేశాలను పరిశీలించండి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ (స) సత్యదాసుడు దానిని శ్రద్ధతో పఠించండి అని తెలిపారు. కావున మనం వాటిని గుర్తు చేయడం వలన, ప్రత్యేక శ్రద్ధను కనబర్చడం వలన, ఖుర్ఆన్ కరీంను పదే పదే పారాయణం చేయడం వలన మనం దాని హక్కును నెరవేర్చిన వారము అవుతాము. అప్పుడే మనం ఈ రమజాన్ మనలో పవిత్ర మార్పులను సృష్టించిందని, దాని ఫలితముగానే మనకు ఖుర్ఆన్ కరీంను పారాయణం చేయు మరియు అర్థం చేసుకొనుటకు శ్రద్ధ కల్గిందని , ఇదే మన నిజమైన పండుగ అని చెప్పుకోగలము. నేడు సంతోషాలను జరుపుకొని ఈ పండుగను ఇంతటితోనే ముగించకూడదు. నిర్విర్యామంగా ప్రతిరోజు అల్లాహ్ తాలా గ్రంథాన్ని అర్థం చేసుకుంటూ చదువుతూ మాధుర్యాన్ని పొందాలి. కేవలం మాధుర్యాన్ని పొందడం కోసమే కాకుండా దాని బోధనలను అర్థం చేసుకొని ఆధ్యాత్మిక ప్రగతిని పొందుటకు , మన ప్రతి రోజు పండుగ సంతోషాలను వెదజల్లు రోజుగా మార్చుకోవడం కోసం పఠించాలి.

దాసుల హక్కులను నెరవేర్చు విషయంను గూర్చి ప్రస్తావించుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: ఒక ముసల్మానుడు దేవుని హక్కులను, అతని దాసుల హక్కులను పూర్తి స్థాయిలో నెరవేర్చుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండాలని గుర్తుంచుకోవాలి. దేవుడు స్వాభావికముగా, లక్షణాల పరంగా ఒక్కడేనని, అతనికి సాటి మరెవ్వరు లేరని ఏ విధముగానైతే నోటి ద్వారా పలుకుతామో అదే విధముగా ఆచరణాత్మకముగా కూడ నడిచి చూపాలి. అతని దాసుల పట్ల సానుభూతితో, మృదుత్వంతో వ్యవహరించాలి. తమ సోదరులతో ఎలాంటి ఈర్ష్య, రాగ ద్వేషాలు, కుట్రలు కపట ప్రేమలు చూపించకూడదు. ఇతరులను గూర్చి చెడుగా మాట్లాడుకోవడం పూర్తిగా మానివేయాలి. ఎంతో మంది పరస్పరం శత్రుత్వంను, కుట్రలు కుతంత్రాలను కల్గిఉంటారు. తమ కన్న బలహీనులను, పేద వారిని చులకనగా చూస్తుంటారు. వారితో దురుసుగా వ్యవహరిస్తుంటారు. పరస్పరం చెడుగా మాట్లాడుకుంటారు. తమ మనస్సులో కుట్రలు కుతంత్రాలను కల్గి ఉంటారు. కాని అల్లాహ్ తాలా మాత్రం మీరు పరస్పరం ఒకే వ్యక్తిత్వం గలవారలుగా మారండి అని ఆదేశిస్తున్నాడు. మీరు ఒకే వ్యక్తిత్వంను కల్గియున్నప్పుడే మీరు మీ మనస్సులను పరిశుద్ధం చేసుకున్న వారని అనబడుతారు. ఎందుకనగా మీ పరస్పర వ్యవహారాలు చక్కదిద్దబడనంత వరకు అల్లాహ్ తాలాతో కూడ మీ వ్యవహారాలు చక్కదిద్దబడవు.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ ఆకాంక్ష మేరకు మనలను మనం మార్చుకున్న రోజే మనకు నిజమైన పండుగ మరియు నిజమైన సంతోషాల రోజు వస్తుతుంది. ఇందుకోసం మనం మన సోదరుల హక్కులను నెరవేర్చుతున్నామా? లేదా? కనీసం రాబోవు రోజులలోనైన ఇన్షా అల్లాహ్ ఆయా హక్కులను చెల్లించుటకు ప్రయత్నించాలని సంకల్పించుకున్నామా? లేదా? అని పరిశీలించుకోవాలి.


సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: మానవజాతి పట్ల కరుణను, సానుభూతిని కల్గియుండడం కూడ చాలా గొప్ప ఆరాధన అనబడుతుంది. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ఇదోక అద్భుత మార్గం. పేదవారితో మంచిగా వ్యవహరించని వారు, వారిని చులకనగా చూసేవారు, స్వయముగా ఎక్కడ ఆ స్థితికి గురైతారో అని నేను భయపడుతున్నాను. అల్లాహ్ తాలా చేత అనుగ్రహించబడిన వారు అతనికి కృతజ్ఞులవడం కోసం అతని దాసుల పట్ల ఉపకార మరియు సద్భావన భావాలతో వ్యవహరించాలి. అంతేగాని దేవుని అనుగ్రహాల వలన గర్వించకూడదు. జంతువుల వలే పేదవారిని అణిచివేయకూడదు.

హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: పేదలకు, ఆపన్నహస్తులకు చేయు సహాయమే అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని , ప్రేమను ఆకర్షించు సాధనం కావలెయును. ఇలా పరివర్తనం చెందినప్పుడే నిజమైన పండుగ రోజు అనబడుతుంది. జమాఅత్‌లో ప్రజలు వ్యక్తిగతంగా కూడ ఒకరు మరొకరికి సహాయం చేసుకుంటారు. కాని జమాఅత్ పరంగా కూడ ఇందుకోసం ఒక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం జరిగింది. కావున స్థోమత గలవారు తమ సామర్థ్యం మేరకు ఈ నిధికి చేయుతను అందించాలి. అనారోగ్యులకు చేయుతనను ఇచ్చు నిధి, అనాథలను ఆదుకొను నిధి, పేదల సంక్షేమ నిధి, పేద విద్యార్థులకు సహాయంను అందించు నిధి, ఇలా చాలా సంక్షేమ కార్యక్రమాలు గలవు. వాటికి కూడ సహాయం అందించబడుతుంది. వీటి వైపు కూడ జమాఅత్ సభ్యులు, స్థోమత గలవారు శ్రద్ధను చూపవలెను.

హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఈ బోధనలు నిజమైన పండుగ సంతోషాలను అందించగలవు. ఒకవేళ మనం ఇందుకు అనుగుణముగా మన జీవితాలను మల్చుకున్నచో అప్పుడే నిజమైన పండుగను జరుపుకున్న వారమవుతాము. కేవలం సంవత్సరానికి రెండు పండుగలే కాకుండా ప్రతి రోజు మనకు కన్నుల పండుగగానే ఉంటుంది. ఎందుకనగా మనం అల్లాహ్ తాలా యొక్క నిజమైన దాసునిగా మారడం కోసం, అతని ఆరాధనల హక్కులను చెల్లించడం కోసం ప్రయత్నించినపుడు అల్లాహ్ తాలా గతంలో కన్న ఎక్కువగా అనుగ్రహిస్తుంటాడు. మనం ఖుర్ఆన్ కరీంను చదివి, అర్థం చేసుకుంటూ, దానికి అనుగుణముగా నడుచుకోవడానికి ప్రయత్నించినప్పుడే మనం అల్లాహ్ తాలా అనుగ్రహాలకు వారసులకు కాగలము. మనం దేవుని దాసుల హక్కులను చెల్లించుటకు కృషి చేసినప్పుడే దేవుని ప్రేమపూర్వక దృష్టి మనపై పడుతుంది. ఇవి దొరికిన వారికి నిజమైన పండుగే. ఇలాంటి నిజమైన పండుగను జరుపుకోవడం కోసం దుఆలు చేస్తూ ప్రయత్నాలను ముమ్మరం చేయాలి.

సమాప్తం





EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL / 2016 / 68817

Weekly **BADAR** Qadian **బదర్** తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 21 APR 2022 Issue No. 16.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

## మానవునిలో పవిత్రమైన మార్పులు శాశ్వతముగా కల్గినప్పుడే రమజాన్ యొక్క అనుగ్రహాలు మనకు చేజిక్కుతాయని గుర్తుంచుకోవాలి. అదే విధముగా ఈ మార్పులు మన జీవితంలో భాగమైనప్పుడే మనకు నిజమైన పండుగ సంతోషం కల్గుతుంది.

సయ్యిదినా హ్రజత్ అఖ్దస్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మే 14, 2021న ఈదుల్ ఫితర్ సందర్భమున ఇస్లామాబాద్‌లోని మస్జిద్ ముబారక్‌లో ప్రసంగించిన ప్రసంగ సారంశం.

తష్షహుద్, తవూజ్, ఫాతిహా అధ్యాయము పఠనాంతరం హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా అసంఖ్యాకమైన అనుగ్రహాలను మరియు ఉపకారములను కురిపిస్తూ అతడు మనలను రమజాన్ మాసం నుండి ప్రయాణింప జేసి నేడు పండుగ జరుపుకొను భాగ్యాన్ని కల్పించాడు. కాని ఇదే రమజాన్ ఉద్దేశమా?. మనం 29 లేదా 30 రోజులు ఉపవాసాలు ఉండి ఆ తరువాత పండుగ చేసుకోవడం, సంతోషాన్ని వ్యక్తపర్చడం, తినిత్రాగడం, ఆటలు ఆడటం వంటి వాటినే అల్లాహ్ తాలా మన నుండి ఈ రమజాన్‌లో కోరుకుంటున్నాడా?. రమజాన్ పండుగ ఉద్దేశాలను మనం రమజాన్ మాసపు ఉపవాసాలు మరియు పండుగ లక్ష్యాల ద్వారా అర్థం చేసుకున్నప్పుడే మనం వాస్తవానికి అల్లాహ్ తాలా యొక్క ఉపకారములను పొందు వారమగుదుము. మనం పొందిన, మనం సృష్టించుకున్న ఈ శుభములను, ఈ పవిత్ర మార్పులను ఒకవేళ నిజంగా పొందినచో ఈ 30 రోజుల తరువాత కూడ అవి మనలో కనిపిస్తూనే ఉండాలి.

మానవునిలో పవిత్రమైన మార్పులు శాశ్వతముగా కల్గినప్పుడే రమజాన్ యొక్క అనుగ్రహాలు మనకు చేజిక్కుతాయని గుర్తుంచుకోవాలి. అదే విధముగా ఈ మార్పులు మన జీవితంలో భాగమైనప్పుడే మనకు నిజమైన పండుగ సంతోషం కల్గుతుంది. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యదాసుడు మరియు నేటి కాలపు ఇమాంను స్వీకరించినందున మనం అదృష్టవంతులము. ఒక స్వచ్ఛమైన విశ్వాసి ఏ విధముగా ఉండాలి అనే విషయంలో వారు (అ) కూడ మనకు మార్గదర్శకం చేశారు. కావున వారి ఉపదేశాల ఆధారముగా ఇక్కడ నేను కొన్ని విషయాలను ప్రస్తావించెదను. తద్వారా మనం సంవత్సరం మొత్తం రమజాన్ అనుగ్రహాలను ఏ విధముగా పొందగలము?, మనం నిజమైన సంతోషాలను ఏ విధముగా పొందగలము? ఒక నిజమైన పండుగ సంతోషాన్ని పొందడానికి ముఖ్యముగా ఏమి కావాలో తెలుసుకోవచ్చును.

హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: అల్లాహ్ తాలాను ఆరాధిస్తున్నామని, మరియు అతన్ని ప్రేమిస్తున్నామని మనం వాగ్దానం చేస్తుంటాము. కాని ఆ ప్రేమకు ప్రామాణికం ఏమిటి?. ఆ ప్రామాణికంను ఎలా పొందినచో మనకు అల్లాహ్ తాలా దొరుకుతాడు? అనే ఆంశాలను గూర్చి హ్రజత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వివరిస్తూ ఇలా తెలిపారు:

దైవ ఏకత్వంను స్థాపించడం కోసం ముఖ్యముగా దైవప్రేమను ముందుగా పూర్తి స్థాయిలో పొందవలెను. సంపూర్ణ స్థాయిలో ఆచరించనంత వరకు ఈ దైవ ప్రేమ మనలో స్థిరపడదు. ఒకవేళ ఎవరైన పట్టిక బెల్లం పేరును ఉచ్చరించినచో , అతని ఉచ్చరణ వలన అతని పనులు కూడ తీయదనముగా మారలేవు. లేదా నోటితో స్నేహితుడని అంగీకరించినప్పుడు ఆ స్నేహితుడికి ఏదేని క్లిష్ట సమస్య వచ్చినచో అతనికి సహాయం చేయకుండా తప్పించుకొని తిరుగువాడు నిజమైన మిత్రుడు కాలేడు. అదే విధముగా దైవ ఏకత్వంను కేవలం నోటితో ఉచ్చరిస్తూ, దైవం పట్ల తనకు ప్రేమ ఉన్నదని బాహ్యాముగా ప్రకటించుకోవడం వల్ల అతనికి ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చదు. నిజానికి ఈ ఆంశాలు కేవలం నోటి అంగీకారం కంటే ఆచరణాత్మకతనే అధికముగా కోరుకుంటాయి. అంత మాత్రమున నోటితో అంగీకరించడం వలన ఎలాంటి ప్రయోజనం లేదని ఆలోచించకూడదు. కాదు కాదు. నా ఉద్దేశమేమనగా, నోటితో అంగీకరించడంతో పాటు ఆచరణాత్మకంగా బలపర్చడం కూడ చాలా ముఖ్యం. అందుకే దేవుని మార్గంలో తమ జీవితాలను తప్పనిసరిగా అంకింతం చేయవలసి ఉంటుంది. దీనినే ఇస్లాం అంటారు. ఈ లక్ష్యసాధన కోసమే నన్ను పంపించడం జరిగింది. కావున ఈ లక్ష్యం కొరకే అల్లాహ్ తాలా ఏర్పాటు చేసిన ఈ చెలిమ వద్దకు నేడు రాని వ్యక్తులందరు ఖచ్చితముగా దురదృష్టవంతులే.

నమాజ్ ప్రాధాన్యతను గూర్చి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: నమాజ్ చాలా ముఖ్యమైనది. ఒక విశ్వాసుని ప్రగతికి మూలమైనది. అల్లాహ్ తాలాతో దుఆ చేయడానికి ఉత్తమమైన మార్గమే నమాజ్. కేవలం లేవడం కూర్చొవడం లేదా కోడి వలే ముక్కును నేలకు పొడవడం నమాజ్ కాదు. దేవుని పట్ల భక్తిని ప్రదర్శించడం, దేవున్ని కొనియాడడం, మరియు పాపాల నుండి అతన్ని క్షమాపణలు కోరుకోవడం వంటి విభిన్న కలయికల రూపమే నమాజ్ అనబడుతుంది. కావున నమాజ్‌ను చాలా శ్రద్ధతో సల్పవలెను. నీవు నిలబడే విధానం నీవు దేవుని పట్ల వినయ విధేయతలను ప్రదర్శించుటకు సిద్ధముగా ఉన్నట్లు ప్రతిభింభింప జేయునట్లుగా స్పష్టముగా ఉండాలి. అదే విధముగా వంగినచో నీ మనస్సు కూడ వంగినట్లు ప్రతిభింభింపజేయునట్లుగా వంగవలెయును. అదే విధముగా నీవు సజ్దా చేసినచో భయంతో కంపించు హృధయము సాష్టాంగపడినట్లుగా సాష్టాంగము చేయవలెయును. అంతేగాకుండ నమాజ్‌లో నీ ధార్మికత మరియు ప్రాపంచికత కొరకు కూడ దుఆలు చేయవలెను.

హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఒకవేళ మనకు ఇలాంటి నమాజ్‌లు చేయు భాగ్యము లభించినచో ఆ రోజు నిజానికి మనకు పండుగ రోజు అవుతుంది. కావున ఈ విషయంలో మనం ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం చాలా ఉన్నది. మనం ఈ స్థాయికి చేరుకోవడానికి ప్రయత్నిస్తున్నామా?. మనం నిజమైన పర్వదినమును జరుపుకుంటున్నామా? రాబోవు రోజులలో అందుకు అనుగుణముగా అనుసరిస్తూ అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ప్రయత్నించెదనని, తమ కోసం నిజమైన పండుగ సామాగ్రిని సమకూర్చుకుంటానని మనం ఈ రమజాన్ మాసంలో వాగ్దానం చేశామా? అని చూసుకోవాలి.

ఒక స్వచ్ఛమైన ముసల్మానుడు ఏవిధముగా ఉండాలి? అనే విషయాన్ని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పుచున్నారు. : ఒక స్వచ్ఛమైన ముసల్మానుడు దేవుని ఆదేశాల నుండి దూరంగా ఉండడాన్ని తన వినాశనంగా భావిస్తాడు. అతనికి అట్టి అవిధేయత పట్ల ఎన్ని రకాల సౌకర్యాలు, సౌలభ్యాలు కల్పిస్తామని వాగ్దానం చేసిన కూడ అందుకు అంగీకరించడు. కావున స్వచ్ఛమైన ముసల్మానుడిగా గుర్తించబడుటకు, ఇలాంటి స్వభావాన్ని పొందుటకు ప్రయత్నించాలి. అతని శిక్షలకు భయపడి లేదా అతని బహుమతులకు, నమ్మకాన్ని ఆశిస్తూ కాకుండా స్వాభావికతతో, స్వాభావిక బాధ్యతతో దేవుని పట్ల ప్రేమాభిమానాలను, వినయ విధేయతలను ప్రదర్శించాలి. అప్పుడే ఆ అభిమానం స్వయముగా అతని కొరకు ఒక స్వర్గాన్ని సృష్టిస్తుంది. నిజమైన స్వర్గం కూడ ఇదే. ఈ మార్గంను అనుసరించనంత వరకు ఏ ఒక్కరు కూడ స్వర్గంలోకి ప్రవేశించలేరు. కావున మీరు కూడ ఈ మార్గం ద్వారనే ప్రవేశించండి అని నాతో అనుబంధాన్ని కల్గియున్న వారికి తెల్పుచున్నాను. ఎందుకనగా స్వర్గానికి నిజమైన మార్గం ఇదే.

హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఈ స్వర్గమే నిజమైన పర్వదినపు సంతోషం. దీనినే మనం పొందవలెను. ఇలాంటి పర్వదినపు ఆనందాలను జరుపుకోవడానికి మనం సిద్ధముగా ఉన్నామా?. ఇలాంటి స్వర్గాన్ని పొందుటకు మనం ప్రయత్నిస్తున్నామా? అని పరిశీలించుకోవాలి.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించుము. దేవుని పట్ల ఎన్నడు నిరాశ చెందకుము. విశ్వాసి ఎన్నడు దేవుని పట్ల నిరాశ చెందదు. ఇది అవిశ్వాసుల లక్షణం. వారే దేవుని పట్ల నిరాశ చెందుతారు. మన దేవుడు అలా కుల్లి షైయిన్ ఖదీర్ . పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదంను కూడ పఠించుము. దాని భావాన్ని కూడ అర్థం చేసుకోనుము. మీ మాతృభాషలో దుఆలు చేసుకోనుము. పవిత్ర ఖుర్‌ఆన్‌ను ఒక సాధారణ గ్రంథముగా భావించకుండా దైవ వాక్యముల సంకలనంగా భావించి పారయణం చేయుము. నమాజ్‌ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సల్పినట్లుగా సల్పుము. కాని మీ అవసరాలను, మీ ఆకాంక్షలను నిర్ణయిత దుఆల తరువాత మీ మతృభాషలో నిర్మొహమాటంగా వేడుకొనుము. దేవున్ని వేడుకోవడంలో ఎలాంటి అభ్యంతరం లేదు.

(11వ పేజిలో చదవండి)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz